ప్రజాశక్తి

శనివారం 13 సెప్టెంబర్ 2025 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా







సభలో మాట్లాడుతున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

మెడికల్ కళాశాలల పిపిపి కాంట్రాక్టుల రద్దు

జగన్ వల్ల కాదు

మంత్రి సత్యకుమార్ యాదవ్

ప్రజాశక్తి-నందిగామ: పిపిపి పద్ధతిలో ప్రభుత్వ మెడికల్ కళాశాలల అభివృద్ధికి వచ్చే కాంట్రాక్టులను రద్దు చేయడం ఎవరితరమూ కాదని, ముఖ్యంగా వైసిపి అధినేత జగన్మోహనరెడ్డి తాత వల్ల కూడా కాదని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా నందిగామలో సుమారు రూ.29 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 100 పడకల ప్రభుత్వాస్పత్రికి మంత్రి సత్యకుమార్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ జగన్ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా పునాదులకే పరిమితమైన మెడికల్ కళాశాలలను అభివద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పిపిపి పద్ధతి వల్ల మెడికల్ విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులూ రావన్నారు. కళాశాలల యాజమాన్య హక్కులు ప్రభుత్వం వద్దే ఉంటాయన్నారు. కేవలం 33 ఏళ్ల మాత్రమే మెడికల్ కళాశాలల నిర్వహణ ప్రైవేట్ వారి చేతుల్లో ఉంటుందని తెలిపారు. 33 ఏళ్ల తర్వాత తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి వస్తాయన్నారు. పిపిపి పద్ధతిలో చేపడుతున్న వాటి అభివద్ధిని జగన్ అడ్డుకుంటామంటే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదన్నారు. తాము అధికారంలోకి రాగానే (మిగతా 2లో)

కలవరం

- అతిసారతో వ్యక్తి మృతి
- రెండుకు చేరిన మృతులు
- 194కు పెరిగిన కేసులు
- ప్రత్యేక వైద్య శిబిరం, జిజిహెచ్‌లో చికిత్స



మృతిచెందిన నరసింహారావు



ప్రజాశక్తి-విజయవాడ : న్యూ రాజరాజేశ్వరి పేటలో అతిసారవ్యాప్త నగరవాసులను కలవరపెడుతోంది. ఆ ప్రాంతంలో అతిసార ఇంకా అదుపులోకి రాకపోగా, మరింతగా విజృంభిచండంతో ఆందోళనకు గురిచేస్తోంది. శుక్రవారం రాత్రి గద్వాల నరసింహారావు (40) ఓ వ్యక్తి వాంతులు విరోచనాలతో మరణించడం బాధితులను భయపెడుతోంది. శుక్రవారం రాత్రికి అతిసార కేసులు మొత్తం 194కి పెరిగాయి. వీరిలో 106 మంది విజయవాడ కొత్త ప్రభుత్వాస్పత్రి, న్యూ ఆర్ఆర్ పేటలోని కేర్ అండ్ షేర్ వివెంసి పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాల్లో చికిత్స పొందుతున్నారు. 88 మంది ఇప్పటికే చికిత్స పొంది డిశ్చార్జి అయ్యారు. గురువారం రాత్రికి 122 కేసులు ఉండగా, కొత్తగా 72 కేసులు నమోదయ్యాయి. నరసింహారావు మృతిని అధికారికంగా ధృవీకరించాల్సి ఉంది. ఈనెల 9వ తేదీ రాత్రి అందే ప్రాంతానికి చెందిన శ్రీరామ నాగమణి (61) అనే మహిళ ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించింది. అయితే అధికారులు ఆమె మృతికీ, అతిసారకూ సంబంధంలేదని చెబుతున్నారు. మరోవైపు న్యూఆర్ఆర్ పేటలో క్రమంగా పెరుగుతున్న అతిసార బాధితులకు ప్రత్యేక వైద్య బృందాలు చికిత్స అందిస్తున్నాయి. మంత్రులు నారాయణ, సత్యకుమార్ ఆర్ఆర్‌పేటలో బాధితులను శుక్రవారం పరామర్శించారు.

... పూర్తి వివరాలు మెయిన్, టబ్లాయిడ్‌లో



వైద్య సేవలను పరిశీలిస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

యుపిపిఎస్‌సి పరీక్షలకు ఏర్పాట్లు

విజయవాడ : ఈ నెల 14న జరిగే యూపిపిఎస్‌సి – నేషనల్ డిఫెన్స్ అకాడమీ అండ్ నేవల్ అకాడమీ (2), కంబైన్డ్ డిఫెన్స్ అకాడమీ (2) పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ ఆదేశించారు. శుక్రవారం ఎన్‌డీఏ అండ్ ఎన్ఏ, సీడీఎస్ పరీక్షల నిర్వహణపై కలెక్టర్ లక్ష్మీశ.. యూపీఎస్సీ అబ్జర్వర్ హరీష్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో తో కలిసి లైజన్ ఆఫీసర్లు, పరీక్షా కేంద్రాల పర్యవేక్షకులు, వైద్య ఆరోగ్యం, విద్యుత్, రెవెన్యూ, రవాణా, పోస్టల్ తదితర శాఖల (మిగతా 2లో)

ప్రజల ప్రాణాల రక్షణపై శ్రద్ధ లేదు

సిఎం చంద్రబాబుపై మాజీ మంత్రి సిదిరి ఆగ్రహం

ప్రజాశక్తి-విజయవాడ : ముఖ్యమంత్రి చంద్రబాబుకు పబ్లిక్ ఆస్తుల అమ్మకంపై ఉన్న శ్రద్ధ ప్రజల ప్రాణాల రక్షణపై లేదని మాజీ ఆరోగ్యశాఖామంత్రి సిదిరి అప్పలరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. నగరంలోని న్యూఆర్‌ఆర్‌పేట కేర్ అండ్ షేర్ ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరంలో చికిత్స పొందుతున్న అతిసార బాధితులను ఆయన శుక్రవారం పరామర్శించారు. నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజ, స్థానిక కార్పొరేటర్ దుర్గతో కలిసి మాజీ మంత్రి అప్పలరాజు రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుహాసినీని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాజీ మంత్రి అప్పలరాజు వైద్యశిబిరం వద్ద మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అతిసార బాధితులను ఆదుకోవడంలో, వైద్యసేవలు అందించడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. రాష్ట్రంలో ఎక్కడెక్కడో ఉన్న ప్రభుత్వ భూములతోపాటు పబ్లిక్ ఆస్తులను, చివరకు వైద్య ఆరోగ్యశాఖకు చెందిన ప్రభుత్వ వైద్యశాలలను ప్రయివేటు వారికి కారు చౌకగా కట్టబెట్టేందుకు చంద్రబాబు ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోందన్నారు. దాని ఫలితంగానే విజయవాడ న్యూఆర్‌ఆర్‌పేట, గుంటూరు సమీప తురకపాలెం, ఇతర పలు ఏజెన్సీ ప్రాంతాల్లో అతిసార, విషజ్వరాలు, ఇతర రోగాలు విజృంభిస్తున్నాయని, ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. న్యూఆర్‌ఆర్‌పేటలో కనీసంగా రోగులకు బెడ్లు లేవని, అంబులెన్స్‌లు కూడా అందుబాటులో లేవని, మందులు, డాక్టర్లు సరిపోయే రీతిలో లేరన్నారు. ఇప్పటికైనా సరైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాట్లాడుతూ న్యూ ఆర్‌ఆర్‌పేటలో అతిసార వ్యాప్తికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. బుడమేరు వరద ప్రభావం కూడా అతిసార ప్రబలడానికి కారణమై ఉంటుందని వైద్యఆరోగ్య శాఖామంత్రి అనడం శోచనీయమన్నారు. మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ అతిసార నివారణలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు.

సకాలంలో రుణాలు : నెట్టెం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: రైతులకు సకాలంలో రుణాలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని కేడీసీసీ బ్యాంక్ చైర్మన్, మాజీ మంత్రి నెట్టెం రఘురాం తెలిపారు. జగ్గయ్యపేట నియోజకవర్గ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల అధ్యక్షులు శుక్రవారం నిర్వహించిన అభినందన సభలో నెట్టెం రఘురాం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు సకాలంలో రుణాలు అందించడమే ప్రధాన లక్ష్యమని, దానిలో భాగంగానే జగ్గయ్యపేట నియోజకవర్గంలోని అన్ని సొసైటీల ద్వారా రైతులకు రూ.12 కోట్ల మంజూరు చేసినట్లు తెలిపారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని మాట్లాడుతూ రైతులకు, స్వయం సహాయక సంఘాలకు రుణాలు అందించేందుకు కేడీసీసీ బ్యాంక్ చైర్మన్‌గా నెట్టెం రఘురాం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ మాట్లాడుతూ నెట్టెం రఘురాంతో కలిసి నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ టిడి జనార్ధన్, నియోజకవర్గ పిఎసిఎస్ అధ్యక్షులు పాల్గొన్నారు.

కాచి చల్లార్చిన నీటినే తాగాలి

ప్రజాశక్తి- నందిగామ: ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీటిని తాగాలని నందిగామ మున్సిపల్ కమిషనర్ లోవ రాజు అన్నారు. మంచి నీటి సరఫరా మెయిన్టెనెన్స్‌లో భాగంగా నందిగామ పురపాలక సంఘ రిజర్వాయర్లు, సంపులు శుక్రవారం శుభ్రపరచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా పట్టణ పరిధిలో ప్రజలను అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఇంటి ఆవరణలో ఉన్న మంచినీటి సంపును, వాటర్ ట్యాంక్‌ను కనీసం నెలకు ఒకసారైనా శుభ్రపరచుకోవాలని కోరారు. హోటళ్లు, ఇన్‌స్టిట్యూట్ నందు సురక్షితమైన తాగు నీటిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. డెంగ్యు, మలేరియ, ఇతర వ్యాధుల సూచనలు కనిపిస్తే వెంటనే అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ను సదర్శించి ప్రభుత్వ వైద్య సహాయం పొందాలని కోరారు.

యూరియా సక్రమంగా అందించాలి

ప్రజాశక్తి - గుడివాడ: ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతులకు యూరియా పంపిణీ చేయాలని గుడివాడ విభాగ సహకార అధికారి వి కృష్ణకాంత్ పిఎసిఎస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. శుక్రవారం కాటూరు , వానపాముల సొసైటీ లలో జరుగుతున్న యూరియా పంపిణి కార్యక్రమాన్ని వారు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకసారి యూరియా తీసుకొన్న రైతులకు మరల వెంటనే పంపిణీ చెయ్యొద్దని చెప్పారు. సరఫరా దష్టిలో ఉంచుకొని ఎన్ని బస్తాలు ఇవ్వాలో నిర్ణయించాలని, సొసైటీ ప్రాంగణంలో రైతులకు మంచినీటి సదుపాయం, నీడ ఏర్పాటు చేయాలనీ సంఘ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌సివో సూపరింటెండెంట్ హరనాథ్‌బాబు పాల్గొన్నారు.

సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-పామర్రు: అనారోగ్యంలో ఉన్న పేదలను సీఎంఆర్‌ఎఫ్ పథకం ఆదుకుంటుందని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాలలో పర్యటించి ఆయా లబ్ధిదారులకు ఆయన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను స్వయంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, పామర్రు మార్కెట్ యార్డ్ చైర్మన్ శోభన్ బాబు,డైరెక్టర్ వీరాంజనేయులు పాల్గొన్నారు.



'అవేరా'కు బెస్ట్ కంపెనీ అవార్డు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్: విజయవాడకు చెందిన ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీదారు అయిన అవేరాకు ఆంధ్రప్రదేశ్ చాంబర్స్ బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డ్స్-2025లో బెస్ట్ కంపెనీ ఆఫ్ ది ఇయర్ - ఆటోమొబైల్స్ అనే ప్రతిష్టాత్మక అవార్డును పొందింది. ఈ అవార్డును పరిశ్రమలు, వాణిజ్య మంత్రి టీజీ భరత్, ఎంఎస్ఎంఈ మంత్రి కె శ్రీనివాస్, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, ఫుడ్ ప్రాసెసింగ్ కార్యదర్శి చిరంజీవ్ చౌదరి నుంచి సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ వెంకట రమణ, సహ వ్యవస్థాపకురాలు చాందిని చందన అందుకున్నారు. 'సన్‌రైజ్ స్టేట్'లో దార్శనిక వ్యవస్థాపకుల బందం స్థాపించిన అవేరా ఎలక్ట్రిక్ మొబిలిటీ రంగంలో ఒక మార్గదర్శక శక్తిగా ఉద్భవించింది. అవేరా ఐదు శ్రేష్ఠత స్తంభాల ద్వారా మార్గనిర్దేశం చేయబడింది - అడెప్ట్ (నాణ్యత), వెంచరస్ (ఇన్నోవేషన్), ఎకోసిస్టమ్ (సహకారం), రెసిలియెంట్ (సస్టైనబిలిటీ), మరియు ఆల్ట్రూయిస్టిక్ (సామాజిక బాధ్యత). ఈ సూత్రాలు సానుకూల సామాజిక మరియు పర్యావరణ ప్రభావాన్ని సష్టిస్తూ స్థిరమైన రవాణాను అందించాలనే కంపెనీ లక్ష్యాన్ని ప్రతిబింబిస్తాయి. ఈ సందర్భంగా అవేరా వ్యవస్థాపకుడు, సీఈఓ డాక్టర్ వెంకట రమణ మాట్లాడుతూ, తన సొంత రాష్ట్రం నుంచి ఏపీ చాంబర్స్ వంటి ప్రతిష్టాత్మక పరిశ్రమ సంస్థ నుండి ఈ అవార్డును అందుకోవడం గర్వంగా ఉందన్నారు. ఈ గౌరవాన్ని తమకు అందించినందుకు జ్యూరీ భాస్కర్ రావుకు తన హదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

పేదరిక నిర్మూలనే ప్రభుత్వ ధ్యేయం : మండలి

ప్రజాశక్తి-అవనిగడ్డ: రాష్ట్రంలో సంపూర్ణ పేదరిక నిర్మూలన సాధించడమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి ప్రభుత్వ ప్రసాద్ స్పష్టం చేశారు. శుక్రవారం రెవిన్యూ సమావేశ మందిరంలో జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు తలసిల స్వర్ణలత అధ్యక్షతన సూపర్ సిక్స్ సూపర్ హిట్ స్త్రీ శక్తి విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా శక్తివంతులను చేయడమే ధ్యేయంగా ప్రవేశపెట్టిన స్త్రీ శక్తి తల్లికి వందనం దీపం ౨2 పథకాలు మహిళలకు వరాలుగా మారాయి అన్నారు తల్లికి వందనం, స్త్రీ శక్తి, దీపం పథకాల ద్వారా నియోజకవర్గ మహిళలకు రుణ 42 కోట్ల లబ్ధి కలిగిందన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ సంక్షేమం అభివద్ధి రెండు కళ్ళుగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం పేదరిక నిర్మూలనకు పి ఫోర్ కార్యక్రమం అమలు చేస్తున్నట్లు తెలిపారు. టిడిపి అంగన్వాడి రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత, టిడిపి నియోజకవర్గ అబ్జర్వర్ కనపర్తి శ్రీనివాసరావు, ఎఎంసి చైర్మన్ లు కొల్లూరి వెంకటేశ్వరరావు, కనకదుర్గ జనసేన జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

హిందీ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: జాతీయ హిందీ దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెంజెంద్ర లో హిందీ దినోత్సవం వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా హిందీ ఉపాధ్యాయురాలు రత్నకుమారి మాట్లాడుతూ 1949లో సెప్టెంబర్ 14న రాజ్యాంగ పరిషత్ లో హిందీ భాషను జాతీయ భాషగా గుర్తించినట్లు తెలిపారు. అప్పటి నుండి హిందీ దివస్ వేడుకలు నిర్వహించుకున్నట్లు వివరించారు. అనంతరం విద్యార్థులతో వ్యాసరచన, వకత్వ, హిందీ ప్రాజెక్టులు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. మహాలక్ష్మి, ఉపాధ్యాయులు శ్రీనాథ్, నాగబాబు, వాసవి, ఆంజనేయరాజు,రాంబాబు, సలీమ పాల్గొన్నారు.

యుపిపిఎస్‌సి పరీక్షలకు ఏర్పాట్లు

అధికారులతో కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ విజయవాడలో ఆరు కేంద్రాల్లో పరీక్ష జరుగుతుందని తెలిపారు. సీడీఎస్‌కు 672 మంది, ఎన్‌డీఏ అండ్ ఎన్‌ఏ పరీక్షకు 718 అభ్యర్థులు హాజరుకానున్నారని తెలిపారు. సీడీఎస్ పరీక్ష మూడు షిఫ్ట్‌ల్లోనూ, ఎన్‌డీఏ అండ్ ఎన్‌ఏ పరీక్ష రెండు షిఫ్ట్‌ల్లో జరుగుతుందని వివరించారు. ఈ సమావేశంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

జగన్ వల్ల కాదు

మెడికల్ కళాశాలల కాంట్రాక్టులను రద్దు చేస్తామని కాంట్రాక్టర్లను జగన్ బెదిరించడం మంచి సంప్రదాయం కాదన్నారు. నాలుగేళ్ల తర్వాత తానే అధికారంలోకి వస్తానని జగన్ కలలు కంటున్నారని, అది జరిగే పనికాదని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో మెడికల్ కళాశాలలు కట్టకపోవడం వల్ల వేలాది మంది విద్యార్థులు నష్టపోయారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కోట్లాది రూపాయల వ్యయంతో కేన్సర్ గుర్తింపు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రూ.4500 కోట్ల వ్యయంతో ప్రతి గ్రామంలో విలేజ్ క్లినిక్‌లు నిర్మిస్తున్నామని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో అవినీతిలో కూరుకుపోయిన ఆరోగ్య శాఖను ప్రక్షాళన చేస్తున్నామన్నారు.

విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ నందిగామ ప్రభుత్వాస్పత్రి నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేస్తామన్నారు. స్థానిక ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య మాట్లాడుతూ గతంలో ఈ ఆస్పత్రికి 1998 సెప్టెంబర్ 10న శంకుస్థాపన జరిగిందన్నారు. అప్పటి ఎంఎల్ఎ దేవినేని వెంకటరమణ దూరదష్టి, ప్రజాసేవా భావనతో దీనిని చేపట్టారని తెలిపారు. దేవినేని ప్రయత్నాలతో డివిఆర్ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి నిర్మాణం ప్రారంభమైందన్నారు. కానీ దురదష్టవశాత్తూ వెంకట రమణ మరణించారని గుర్తుచేశారు. 1999 డిసెంబర్ 2న ఆసుపత్రి ప్రారంభోత్సవం జరిగిందని, అప్పటి ఎంఎల్ఎ, ప్రస్తుత మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు దీనిని ప్రారంభించారని వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రహ్మణ్యం బోస్, ప్రభుత్వాస్పత్రి అభివద్ధి కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు, వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ మాధవీలత, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సత్యనారాయణ, మున్సిపల్ చైర్మన్ మండవ కష్ణకుమారి, లాల్ బహదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కోట వీరబాబు, మార్కెట్ యార్డ్ చైర్మన్లు కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, శ్రీదేవి పాల్గొన్నారు.



కంకిపాడులో నివాళులర్పిస్తున్న దృశ్యం

సీతారాం ఏచూరికి నివాళి

ప్రజాశక్తి-కంకిపాడు : సిపిఎం అగ్ర నాయకుడు సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభలు పెనమలూరు మండలంలో పోరంకి, యనమలకుదురు, వణుకూరు గ్రామాల్లో శుక్రవారం నిర్వహించారు. వణుకూరు గ్రామంలో సీతారాం ఏచూరి చిత్రపటానికి సిపిఎం పెనమలూరు మండల కార్యదర్శి షేక్ ఖాసిం, పోరంకి గ్రామంలో సిపిఎం పెనమలూరు మండల కమిటీ సభ్యురాలు పాతాళ లక్ష్మి పూలమాలవేసి నివాళు లర్పించారు. షేక్ మస్తాన్ వలి, పాపారావు ,మాధవ, సత్యం, లక్ష్మీనారాయణ, భవాని, సత్యనారాయణ, పాల్గొన్నారు అలాగే కంకిపాడులోని బస్టాండ్ వెనుక గల కామ్రేడ్ నాగభూషణ రెడ్డి భవన్లో సిపిఎం కంకిపాడు మండల కమిటీ సభ్యులు సి శ్రీహరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముందుగా సీతారాం చిత్రపటానికి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పంచకర్ల రంగారావు పూలమాలవేసి నివాళులర్పించారు. సిపిఎం నాయకులు వి శివశంకర్, జి కుమారి ,వి సునీత, జె రవికుమార్ ,వి జాన్ మోజెస్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పామర్రు** : సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి పామర్రులో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక పుట్లమ్మ సత్రం భవనం మీద ఏర్పాటు చేసిన ఏచూరి చిత్రపటానికి సిపిఎం పామర్రు మండల మాజీ కార్యదర్శి కాటూరి నాగభూషణం పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిపిఎం మండల మాజీ కార్యదర్శి దునుకు రఘు నాధరావు, చాట్లవానిపురం శాఖా కార్యదర్శి చాట్ల రాంబాబు, బి.ఎస్.పి నాయకులు దాసరి భాను, పామర్రు పంచాయితీ మాజీ సభ్యుడు చాట్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

17 నుంచి 'స్వస్థనారి స్వశక్తి పరివార్ అభయాన్'

ప్రజాశక్తి- కలక్టరేట్ (కష్ణా) : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ వారి ఆరోగ్య పరిరక్షణ ప్రణాళికలో భాగంగా కార్పొరేట్ ఆసుపత్రి వైద్యుల సహకారంతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో స్వస్థనారి స్వశక్తి పరివార్ అభయాన్ కార్యక్రమంలో భాగంగా ఈనె 17 వ తేదీ నుండి అక్టోబర్ 2 వరకు 429 వైద్య శిబిరాలను నిర్వహించనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఇంచార్జి అధికారి డాక్టర్. ఏ. వెంకట్రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరాలలో మహిళలకు ప్రసూతి సంబంధిత, గైనకాలజీ, వక్షోజ వ్యాధులు, క్యాన్సర్ వంటి వ్యాధులపై నిపుణులైన వైద్యులచే పరీక్షలు నిర్వహించి, తగిన సూచనలు, చికిత్సలు అందిస్తారన్నారు. అలాగే రక్తహీనత, థైరాయిడ్, బిపి, షుగర్, కిడ్నీ వంటి వ్యాధులపై కూడా పరీక్షలు చేస్తారన్నారు. బాలికల్లో రక్తహీనతను తగ్గించేందుకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేస్తారన్నారు.

జడ్‌పి హైస్కూల్లో భోజనం పరిశీలన

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి మండలం పురిటిగడ్డ జిల్లా పరిషత్ హై స్కూల్ (ప్లస్)ను డీఈఓ కార్యాలయం అసిస్టెంట్ డైరెక్టర్ (మధ్యాహ్నం భోజన పథకం) ఎం విద్యాలత శుక్రవారం సందర్శించారు. బియ్యంలో పురుగులు వచ్చిన ఉదంతం విచారించేందుకు డిఇఓ పి వి జె రామారావు ఆదేశాల మేరకు వచ్చిన ఏడి ఉపాధ్యాయులు, ఎస్ఎంసి కమిటీ సభ్యులు, విద్యార్థులతో కలిసి మాట్లాడారు. భోజనం ఎలా ఉంటుంది... పదో తేదీన మాత్రమే పురుగులు వచ్చాయా.. అంతకు ముందు ఎప్పుడైనా వచ్చాయా తదితర వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కుకింగ్ ఏజెన్సీ వారితో మాట్లాడి భోజనం చేస్తున్న తీరును పరిశీలించి, భోజనం రుచి చూసి భోజనం చేశారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ పి. వెంకటేశ్వరరావు, డిఇఓ కార్యాలయం అధికారులు ఎండి సలీం, ఎం లక్ష్మీనరసింహారావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేబీఎన్ శర్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలి : సిపిఎం

ప్రభుత్వ పాఠశాలలకు, వసతి గహాలలో చదువులు కొనసాగిస్తున్న విద్యార్థి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకానికి ప్రభుత్వం సరఫరా చేయాలని సిపిఎం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చల్లపల్లి మండలం లో జరిగిన సంఘటన పాఠశాలకు శుక్రవారం సిపిఎం బందం నాయకులు వెళ్లి విచారించారు. ప్రభుత్వం సరఫరా చేసే బియ్యం బస్తాలకు ట్యాగులు ఉండటం లేదని పరిశీలనలో గమనించారు. భవిష్యత్తులో అన్ని భద్రతలను పాటించి న్యాన్యమైన బియ్యం, కంది పప్పును అందించాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ బందంలో సిపిఎం మండల కార్యదర్శి యద్దనపూడి మధు, కమిటీ సభ్యులు బండి కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.



బియ్యంలో పురుగుల విషయమై విద్యార్థులను అడుగుతున్న ఏడీ

రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-గన్నవరం : రాష్ట్ర స్థాయి పాఠశాల క్రీడా సమాఖ్య అండర్ 19 ఫెన్సింగ్ (కత్తి సాము) పోటీలకు గన్నవరం హైస్కూల్ ప్లస్ కు చెందిన నలుగురు బాలికలు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఏ. సునీల శుక్రవారం తెలిపారు. విజయవాడ కష్ణ లంక ఇండోర్ స్టేడియంలో గురువారం జరిగిన జిల్లా స్థాయి ఎంపికలకు హాజరైన ఈ. సాహితి (ద్వితీయ సంవత్సరం యం. పి. సి), టి. రేవతి (ద్వితీయ సంవత్సరం బై. పి. సి), జి. ప్రవీణ (ద్వితీయ సంవత్సరం యం. పి. సి), యం. మౌనిక (ద్వితీయ సంవత్సరం బై. పి. సి) లు క్రీడలో అసమాన నైపుణ్యం ప్రదర్శించడం తో సెలక్షన్ కమిటీ వీరిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు సునీల తెలిపారు. త్వరలో గుంటూరులో జరుగనున్న రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీలలో సాహితి రేవతి, ప్రవీణ, మౌనిక లు కష్ణా జిల్లా అండర్ 19 ఫెన్సింగ్ బాలికల జట్టు తరపున ప్రాతినిధ్యం వహిస్తారని ఆమె తెలిపారు.



పోటీలకు ఎంపికైన విద్యార్థినులు

సీజనల్ వ్యాధులపట్ల జాగ్రత్తగా ఉండాలి

ప్రజాశక్తి-గన్నవరం : ఫ్రైడే డ్రై డే లో భాగంగా పీహెచ్ ముస్తాబాద్ డాక్టర్ శ్రీ హర్ష ఆధ్వర్యంలో శుక్రవారం ముస్తాబాద్ పరిధిలో అన్ని గ్రామాలలో ప్రతి ఇంటిని విజిట్ చేసి ఫివర్ సర్వే చేసారు. ఏడీస్ లార్వా సర్వే, పరిసరాల శుభ్రత, దోమలు ద్వారా వచ్చే డెంగీ, చికెన్ గున్య, మలేరియా వ్యాధులపై అవగాహన కల్పిస్తూ ప్రచారం చేశారు. ఆరోగ్యం, విద్య, వాటర్ ద్వారా వచ్చే వ్యాధులు, సీజన్లో వచ్చే వ్యాధులు, ఆరోగ్యంపై కర పత్రాలు పంపిణీ జరిగింది. గోరువెచ్చటి వేడి నీళ్ల మాత్రమే తాగాలని, సీజనల్ గా వచ్చే వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలియ జేశారు. గన్నవరం లో సాయిరాం బజారు లో ఫ్రైడే డ్రై డే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వైద్య ఆరోగ్య సిబ్బంది గన్నవరం సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకట్ రాజు, ఎంపీహెచ్ఏ డి. సీతారామయ్య. ఏఎన్ఎంలు, అంకమ్మ, . శిరీష, ఆశ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

గాలికుంటువ్యాధి నివారణ టీకాల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను రైతులు విధిగా వేయించాలని జిల్లా కలెక్టర్ డికె బాలాజీ సూచించారు.శుక్రవారం కలెక్టరేట్ లోని చాంబర్ నందు ఈ నెల 15 నుంచి అక్టోబర్ 15వ తేదీ వరకు జరిగే గాలికుంటు వ్యాధి నిరోధిక టీకాల కార్యక్రమం వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎన్ నరసింహులు, సహాయ సహాయ సంచాలకులు స్వామి తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ రణభేరి గోడపత్రికల ఆవిష్కరణ

ప్రజాశక్తి-పామర్రు : ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న ఆర్థిక, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం"యుటిఎఫ్ రణభేరి"ని జయప్రదం చేయాలని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎల్.నరేంద్ర పిలుపునిచ్చారు.పామర్రు మండలం సిఐటియు కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం రణభేరి కరపత్రాలు,గోడ పత్రికను సంఘ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. పామర్రు మండల అధ్యక్షులు ముస్తాఫా,సహాధ్యాక్షురాలు శ్రీ జ్యోతి,ప్రధాన కార్యదర్శి శొంఠి అంకరవి, కార్యదర్శులు ఎం.రవీంద్ర ప్రసాద్,స్వర్ణవాహిణీ, విజయరాణీ, హేమ లక్ష్మి, ఎస్ కె వి రమేష్, సిహెచ్ శ్రీనివాస్, ఏవివి రమేష్, సిఐటియు మండల కార్యదర్శి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు** : ఆర్థిక,విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 15 నుండి 19 వరకు జరిగే రణభేరిని జయప్రదం చేయాలని యుటిఎఫ్ గుడ్లవల్లేరు మండల శాఖ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ కష్ణాజిల్లా కార్యదర్శి ఏ.వి వరలక్ష్మి మాట్లాడుతూ ఈనెల 16వ తేదీ కృష్ణాజిల్లాలో జరిగే రణభేరి కార్యక్రమం, సెప్టెంబర్ 25న విజయవాడలో వేలాదిమందితో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. యుటిఎఫ్ మండల అధ్యక్షులు డివిఎం రామకష్ణ, మండల ప్రధాన కార్యదర్శి కె వెంకట్రావు గౌరవ అధ్యక్షులు ఏం ఆరోగ్యం తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం** : విద్యారంగ సమస్యలపై ఈనెల 16వ తేదీన రణభేరి బైక్ ర్యాలీ గన్నవరం నుంచి ప్రారంభమవుతుందని యూటీఎఫ్ జిల్లా కోశాధికారి మరీదు వరప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బైక్ ర్యాలీ ఉదయం 9 గంటలకు గన్నవరంలో మొదలై కంకిపాడు, ఉయ్యూరు, పామర్రు, గుడివాడ, గుడ్లవల్లేరు, పెడన, మచిలీపట్నం, చల్లపల్లి నుండి అవనిగడ్డ వరకు కొనసాగుతుందన్నారు. ఉపాధ్యాయులంతా బైకులతో ర్యాలీలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.



పామర్రులో...



గుడ్లవల్లేరులో...

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - పెదపారుపూడి(గుడివాడ) : గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం నీటిలో కొట్టుకుని వచ్చిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. పెదపారుపూడి ఎస్ఐ ప్రవీణ్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వెంట్రప్రగడ లాకుల దగ్గర దోసపాడు చానల్ విజయవాడ నుండి వచ్చే కాలువలో సుమారు 30 నుండి 40 సంవత్సరాల వయస్సు గల గుర్తు తెలియని మృతదేహం లభ్యమైందన్నారు. మృతుని కుడి చెవికి కాడ ఉందని, కుడి చేతికి ఎరుపు, నలుపు తాళ్ళు, మొఖం గుర్తుపట్టలేని విధంగా ఉబ్బి ఉండి, నల్లని గడ్డం కలిగి, నీలం రంగు ఫుల్ హ్యాండ్స్ చొక్కా కలిగి ఉన్నాడన్నారు. సదరు వ్యక్తి గురించి సమాచారం తెలిస్తే పెదపారుపూడి పోలీస్ స్టేషన్ ఫోన్ నెంబర్ : 9440113645, 8332983799లకు సమాచారం అందించాలన్నారు.

టిడిపి నాయకుడి బెదిరింపులతో మహిళ ఆత్మహత్యాయత్నం



ప్రజాశక్తి - గుడివాడ : టిడిపి నాయకుడు బెదిరింపులు తాళలేక మనస్థాపానికి గురైన ఓ మహిళ పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన గుడివాడలో చోటు చేసుకుంది. వివరాల్లోకెళితే గుడివాడలోని వెలుగు కార్యాలయంలో అకౌంటెంట్‌గా పని చేస్తున్న బంకురు సీతామహాలక్ష్మిని ఈనెల 11వ తేదీన దొండపాడు గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు వీర బసవయ్య, వెలుగు కార్యాలయంలో పని చేస్తున్న సిసి జ్యోతిలు కలిసి అక్రమసంబంధం ఉందని తప్పుడు ప్రచారాలు చేస్తూ తనను మనోవేదనకు గురి చేస్తూ గత రెండు రోజులుగా ఇబ్బందులకు గురిచేయడమే కాక వెంటనే ఉద్యోగం మానేయాలని పదేపదే బెదిరింపులకు గురి చేస్తున్నారని తెలిపింది. తనను మానసికంగా తప్పుడు ప్రచారం చేయడాన్ని జీర్ణించుకోలేని సీతామహాలక్ష్మి శుక్రవారం తన భర్త పిల్లలను స్కూలులో దించడానికి వెళ్లిన సమయంలో ఇంట్లో ఉన్న పురుగుల మందును నీటిలో కలుపుకుని తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. అనంతరం ఫోన్‌లో బాధితురాలు పురుగుల మందు తీసుకున్నానని భర్తకు చెప్పగా వెంటనే గుడివాడ ప్రభుత్వా సుపత్రికి తీసుకెళ్లారు. ఆసుపత్రి సిబ్బంది చికిత్స నిర్వహిస్తున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మోపిదేవి పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్



ప్రజాశక్తి-మోపిదేవి : విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వహించినందుకు గాను మోపిదేవి గ్రామపంచాయతీ కార్యదర్శిగా ఉంటూ... పెదకళ్ళపల్లి ఇంచార్జి కార్యదర్శిగా ఉన్న ఎం మల్లేశ్వరావును జిల్లా అధికారులు సస్పెండ్ చేశారు. ఇంటి పన్నులు వసూలు చేయడంలో అలసత్వం, రాష్ట్ర, జిల్లా అధికారుల కాన్ఫరెన్సుకు గైర్హాజరవుతూ విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వహించినందుకుగాను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా పంచాయతీ అధికారి సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

మృతుడి కుటుంబసభ్యులకు పరామర్శ

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి మండలం పెదప్రోలు గ్రామ టిడిపి మాజీ అధ్యక్షుడు, సీనియర్ నాయకుడు మండవ సుధాకర్ అనారోగ్యంతో మృతిచెందగా ఆయన చిత్రపటానికి అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు పూలమాలలువ వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు,పెదప్రోలు పీఏసీఎస్ చైర్ పర్సన్ నాదెళ్ల శరత్ చంద్రబాబు పాల్గొన్నారు

మండలి వెంకట కృష్ణారావుకు నివాళి

ప్రజాశక్తి-అవనిగడ్డ : మండలి వెంకటకృష్ణారావు శతజయంతి వేడుకలను పురస్కరించుకొని అవనిగడ్డలోని రాజీవ్ సెంటర్లో గల మండలి వెంకటకృష్ణారావు విగ్రహానికి రామచంద్రాపురం గ్రామానికి చెందిన కూటమి నాయకులు పూలదండలు వేసి ఘన నివాళు లర్పించారు. మండలి వెంకటకృష్ణారావు శతజయంతి కమిటీ గాంధీ క్షేత్రం మండలి అభిమానుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగో పాలరావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, గాంధీ క్షేత్రం కార్యదర్శి మతి శ్రీనివాసరావు పాలొన్నారు.

ఏచూరి స్ఫూర్తితో రాజ్యాంగ పరిరక్షణకు ఉద్యమం

- వి ఉమామహేశ్వరరావు
- పలుచోట్ల వర్ధంతి సభలు

విజయవాడ సిటీ : ఏచూరి స్ఫూర్తితో ప్రజాస్వామ్యాన్ని, లౌకిక రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి ఉమామహేశ్వరరావు తెలిపారు. సిపిఎం విజయవాడ పశ్చిమ నగర కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం జాతీయ మాజీ కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి కార్యక్రమం శుక్రవారం కొత్తపేట నెహ్రూ బొమ్మ సెంటర్ వద్ద జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వి ఉమామహేశ్వరరావు హాజరై సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారాం ఏచూరి విద్యార్థి దశలోనే ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ దేశంలో విధించిన అత్యవసర పరిస్థితికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఉద్యమించారని తెలిపారు. కమ్యూనిస్ట్ యోధునిగా కార్మిక, కర్షక రంగాల హక్కుల సాధన తోపాటు లౌకిక రాజ్య పరిరక్షణ ఉద్యమాల్లో తుది శ్వాస విడిచే వరకు చురుగ్గా పాల్గొన్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సీనియర్ నాయకులు పిళ్ళా రాంబాబు. నగర కార్యదర్శివర్గ సభ్యులు కె.సూరిబాబు, జి.బాల్ రెడ్డి, బి.సాంబులు, పి.సూరిబాబు, పాల్గొన్నారు. **రెడ్డిగూడెం :** రెడ్డిగూడెం మండల కార్యాలయంలో సీతారాం ఏచూరి వర్ధంతిని నిర్వహించారు. తొలుత పార్టీ మండల కార్యదర్శి తుమ్మల వీరాస్వామి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు యం మాధవరెడ్డి, ఉయ్యూరు కృష్ణారెడ్డి, పెద్ద వెంకటరెడ్డి, అప్పిరెడ్డి, మోహనరెడ్డి పాల్గొన్నారు. **గంపలగూడెం :** గంపలగూడెం గ్రామ శాఖ కార్యదర్శి మీసాల గోపాలరావు ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో దంతాల వెంకటేశ్వరరావు, మీసాల గోపాలకష్ణ, అన్నదరై,రామకష్ణ, షేక్ దస్తగిరి, మీసాల వెంకటేశ్వరరావు, గోపరాజు, పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాలు అనుసరిస్తోన్న ప్రజావ్యతిరేక విధానాలతో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్సీహెచ్ శ్రీనివాస్ అన్నారు. జగ్గయ్యపేట డివిఆర్ నగర్‌లోని సిపిఎం కార్యాలయంలో సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతిని నిర్వహించారు. తొలుత ఏచూరి చిత్రపటానికి జగ్గయ్యపేట పట్టణ, మండల కార్యదర్శి సోమోజు నాగమణి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కాకనబోయిన లింగారావు, వివి రాంప్రసాద్, రావెళ్ల శేషు, దాసరి నాగేశ్వరరావు, కోట కృష్ణ, పాల్గొన్నారు. **విజయవాడ :** విజయవాడ 58వ డివిజన్ కృష్ణ హోటల్ సెంటర్ వద్ద సీతారాం ఏచూరి ప్రముఖ వైద్యులు శంకర్రావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సిపిఎం నగర కమిటీ సభ్యులు ఎస్ కె నిజాముద్దీన్ అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి బి రమణారావు, కార్యదర్శి వర్గ సభ్యులు కె దుర్గారావు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఎం నగర్ కమిటీ సభ్యులు చింతల శ్రీనివాస్, నాయకులు ఎల్ వెంకట్, రాజు, వెంకట్, పిఎస్ఎన్ మూర్తి, గణేష్, పి పవన్ కుమార్ పాల్గొన్నారు. మధురానగర్ 29వ డివిజన్లో ఏచూరి చిత్రపటానికి శాఖ కార్యదర్శి చిన్న పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మహిళా శాఖ మాజీ కార్యదర్శి వై శశి, బి విజయ్ కుమార్, డివైఎఫ్ఐ కార్యదర్శి వై మురళి, కార్తీక్ పాల్గొన్నారు. **విజయవాడ రూరల్ :** విజయవాడ రూరల్ మండలంలోని పి.నైనవరంలో రూరల్ కమిటీ కార్యదర్శి మాతంగి ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన ఏచూరి వర్ధంతి సభలో పి.ఎన్.ఎం. జిల్లా అధ్యక్షుడు జి.వి.రంగారెడ్డి పాల్గొని మాట్లాడారు. తొలుత ఏచూరి చిత్రపటానికి సీనియర్ నాయకుడు గుంటక చిన వెంకటరెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు సట్టు శ్రీనివాసరావు, సీహెచ్ రాంబాబు, పి.వెంకటేశ్వరరావు, స్థానిక నాయకులు ఎస్.బుజ్జి, అద్దేపల్లి రామారావు, పొనుగుమాటి వెంకటేశ్వరరావు, ఎం.కోటేశ్వరరావు, ఎం.సురేష్, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న వి ఉమామహేశ్వరరావు



గంపలగూడెంలో..



పి.నైనవరంలో..



రెడ్డిగూడెంలో..

ఏజెంట్లను డిఒలకు కేటాయించాలని వినతి

ప్రజాశక్తి-తిరువూరు



ఎల్ఐసిలో పదవీ విరమణ చేసిన డెవలప్మెంట్ ఆఫీసర్ల (డిఓ) కింద ఉన్న ఏజెంట్లను తిరువూరు శాటిలైట్ పరిధిలోని డిఓలకే కేటాయించాలని ఎల్ఐసి ఏఓఐ (సిఐటియు అనుబంధం) నాయకులు మేనేజర్ ఎం.రమేష్‌కు వినతి పత్రం అందజేశారు. ఏఓఐ తిరువూరు శాటిలైట్ కార్యాలయ కమిటీ సమావేశం గూడెల్లి రాఘవరావు అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఇటీవల పదవీ విరమణ చేసిన డివో కేదర్నాథ్ కింద ఎంతోమంది ఏజెంట్లు ఉన్నారని, వారందరినీ 100 కిలోమీ టర్ల దూరంలో ఉన్న గన్నవరం శాటిలైట్ ఆఫీస్‌లోని నూజివీడు బ్రాంచ్ ఆఫీసు పరిధిలో డిఓ లకు లాటరీ పద్ధతిలో కేటాయించడం ఏజెంట్లు అందరికీ ఇబ్బందులు తలెత్తనున్నాయని, దీనిని దష్టిలో పెట్టుకొని తిరువూరు శాటిలైట్ పరిధిలోని డిఓలకే కేటాయించాలని సమావేశంలో చేసిన తీర్మానాన్ని మేనేజర్ కు వినతి పత్రంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఓఐ అధ్యక్షులు రాఘవు లుతో పాటు కార్యదర్శి పామర్తి అంకులు కోశా ధికారిగా ఎం.నాగమణి, నాయకులు బుడుపుల రాము, కె.వెంకటేశ్వరరావు, ఏఓఐ రాష్ట్ర కోశా ధికారి పంతంగి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన

ప్రజాశక్తి-వత్సవాయి

మండలం కేంద్రమైన పెనుగంచిప్రోలులో శుక్రవారం మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద ఏపీటీఎఫ్ నేతలు నిరసన తెలిపారు. అనంతరం తహశీల్దార్‌కు ఉపాధ్యాయ సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో ఎపిటీఫ్ జిల్లా నాయకులు శెట్టిపోగు రాము, నాగరాజు, గిరి రవి శ్రీనివాస నాయక్, ముమ్మట్టి కిషోర్ ఉపాధ్యాయ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.

పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-వత్సవాయి :



పెనుగంచిప్రోలు గ్రామంలో శుక్రవారం ఎన్టీఆర్ జిల్లా బిల్డింగ్ వర్కింగ్ యూనియన్ సిఐటియు పెనుగంచిప్రోలు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో జీవో నెంబర్ 14, 15 జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పెనుగంచిప్రోలు యూనియన్ ప్రెసిడెంట్ పోడుగు గోపాలరావు మాట్లాడుతూ 12, 14 జీవో రద్దు చేయాలని, సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలపై ఈ నెల 15న రాష్ట్ర లేబర్ కమిషనర్ ఆఫీస్ ముట్టడిలో కార్మికులంతా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ధారా నాగేశ్వరరావు పొడుగు గోపాలరావు పేర్ల నరసింహారావు వీరగుతుల తిరుపతిరావు సముద్రాల వెంకటరావు, పోరోళ్ళ పూర్ణచంద్రరావు, పాల్గొన్నారు .

ఉపాధి హామీ బకాయిలు చెల్లించాలని వినతి

ప్రజాశక్తి-విస్సన్నపేట

ఉపాధి హామీ బకాయిలు వెంటనే చెల్లించాలని ఎన్టీఆర్ జిల్లా పిడి ఎ రాము విస్సన్నపేటలో జాతీయ ఉపాధి హామీ పథకం తనిఖీల్లో భాగంగా శుక్రవారం స్థానిక ఉపాధి హామీ కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వి నాగరాజు మండల కమిటీ తరఫున వినతిపత్రం అందజేశారు. అనంతరం నాగరాజు మాట్లాడుతూ ఉపాధి హామీ బిల్లులు నాలుగునెలలైనా విడుదల చేయకపోవడం దుర్మార్గమని అన్నారు. వెంటనే బిల్లులు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరెడ్ల ధనలక్ష్మి గద్దల రామకష్ణ మోరంపూడి రామారావు సువర్ణ రాజు తదితరులు పాల్గొన్నారు.

రిటైనింగ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : 50వ డివిజన్ కొండ ప్రాంతంలో రూ.31 లక్షల అంచనాల వ్యయంతో నిర్మించనున్న నూతన రిటైనింగ్ వాల్ పనులకు భూమి పూజ నిర్వహించినట్లు సిపిఎం ఫ్లోర్ లీడర్ బోయి సత్యబాబు వెల్లడించారు. శుక్రవారం స్థానిక ప్రజలు, వామపక్ష పార్టీల నేతలతో కలిసి నిర్మాణ పనుల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యబాబు మాట్లాడుతూ గొల్లపాలెం గట్టు ప్రాంతంలో రెండు సంవత్సరాల క్రితం కూలిన రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల కోసం గత కౌన్సిల్లో ప్రతిపాదన చేపట్టిన క్రమంలో రూ.31 లక్షల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. విఎంసి అధికారులు కచ్చితమైన నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయాలని నాణ్యత చేయాలని సత్య బాబు విజ్ఞప్తి చేశారు. కొత్త రాజరాజేశ్వరి పేటలో డయేరియా ప్రబలడానికి ధ్వంసమైన తాగునీటి పైప్ లైన్లే ప్రధాన కారణమని తెలిపారు.



శంకుస్థాపన చేస్తున్న బోయి సత్యబాబు

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-గంపలగూడెం : ఊటుకూరు, గంపలగూడెం సబ్‌స్టేషన్ల పరిధిలో పరిధిలో శనివారం మధ్యాహ్నం రెండు గంటల నుండి 5 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలగనుందని గంపలగూడెం విద్యుత్ సబ్ ఇంజనీర్ కొమ్ము వాసు తెలిపారు. నూతన లైన్ల నిర్మాణం వల్ల అంతరాయం ఏర్పడుతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.



ఆక్రమణల తొలగింపు

ప్రజాశక్తి-విస్సన్నపేట : విసన్నపేట మండల కేంద్రం స్థానిక సత్తుపల్లి రోడ్‌లో ఉన్న పెద్ద చెరువు పక్కన ఆనుకొని ఉన్న అక్రమ నిర్మాణాలను శుక్రవారం అధికారులు జెసిపి సహాయంతో తొలగించారు. నిర్మాణాలు తొలగించడంతో తాము రోడ్డున పడతామని బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు. దౌర్జన్యంగా ఇల్లు పడగొట్టడం అన్యాయమంటూ రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అక్రమణల తొలగింపులో రెవెన్యూ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

- ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్

ప్రజాశక్తి-కంచికచర్ల : గత ప్రభుత్వంలో ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్లపై పెట్టిన పోలీస్ కేసులు ఎత్తివేత విషయంలో 80 శాతం పురోగతి సాధించినట్లు ఏపీ ఎన్జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డి సత్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు కంచికచర్లలో శుక్రవారం కంచికచర్ల తాలూకా యూనిట్ సర్వసభ్య సమావేశం యూనిట్ అధ్యక్షులు శివారెడ్డి అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, కార్యదర్శి రమేష్ తదితరులు మాట్లాడుతూ డిఏ, పిఆర్సి సమస్యలపై ప్రభుత్వం దష్టికి తీసుకెళ్తూ పరిష్కార దిశగా సంఘం పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు తాలూకా యూనిట్ ఇంచార్జ్ రాజబాబు జిల్లా కార్యవర్గ సభ్యులు సతీష్ రమణ యూనిట్ కార్యదర్శి రవికుమార్ పెన్షనర్లు ఉద్యోగస్తులు పాల్గొన్నారు

చదల జానకీ రామారావు అంత్యక్రియలు పూర్తి

ప్రజాశక్తి-నందిగామ : ఆదిమ జాతి సేవక్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చదల జానకీ రామయ్య అంత్యక్రియలు శుక్రవారం నిర్వహించారు. నందిగామ పట్టణంలోని జానకి రామయ్య కాలనీలో కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. అంత్యక్రియల్లో అల్లూరి సీతారామరాజు సేవా ట్రస్ట్ చైర్మన్ యర్రబడి సురేష్ చదల భౌతికకాయనికి నివాళి అర్పించారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

ప్రజాశక్తి-వత్సవాయి : రైతులు పకృతి వ్యవసాయ పద్ధతులు పాటించాలని వ్యవసాయ శాఖ అధికారి కె రామ సుబ్బారెడ్డి అన్నారు. మండలంలోని ముచ్చింతల, గుమ్మడిదూరు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు మొదటి విడత పంటలకు యూరియా వేసిన తర్వాత రెండో విడత నానో యూరియా స్ప్రేస్ వేసుకోవాలి సూచించారు.







స్థానికులకు ఆరోగ్య సూత్రాలు చెబుతున్న సిబ్బంది



మంచినీళ్లు అందిస్తున్న సిబ్బంది



ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న రోగులు





పెరుగుతున్న అతిసార కేసులు

• 194కు చేరిన బాధితులు • పొంతనలేని అధికారుల లెక్కలు

ప్రజాశక్తి-విజయవాడ : న్యూఆర్ఆర్‌పేటలో అతిసార కేసులు రోజురోజుకు పెరుగుతున్నాయి. శుక్రవారం రాత్రికి మొత్తం కేసులు 194 నమోదు కాగా వారిలో 106 మంది జిజిహెచ్, కేర్ అండ్ షేర్ వైద్య శిబిరంలో చికిత్స పొందుతున్నారు. 88 మంది డిశ్చార్జి అయ్యారు. అయితే క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తే అధికారులు వెల్లడిస్తున్న లెక్కలకు, అతిసారతో బాధపడుతూ ప్రభుత్వ, ప్రయివేటు వైద్యశాలల్లో చికిత్స పొందుతున్న బాధితుల సంఖ్యకు పొంతనే ఉండటం లేదు. ప్రైవేటు వైద్యశాలల్లో చికిత్స పొందుతున్న వారు ఎంత మంది అనే సమాచారం అధికారుల వద్ద నేటికీ లేకపోవడం శోచనీయం. దీనిపై కేర్ అండ్ షేర్ ఉచిత వైద్యశిబిరాన్ని సందర్శించడానికి శుక్రవారం వచ్చిన మాజీ ఆరోగ్య శాఖా మంత్రి సిదిరి అప్పలరాజు ఎన్‌టిఆర్ జిల్లా డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ సుహాసినీని ప్రశ్నించగా తమ వద్ద ఆ సమాచారం లేదని, సేకరిస్తున్నట్లు చెప్పడం గమనార్హం. సుమారు 200 మందికి పైగా జిజిహెచ్‌లో చికిత్స పొందుతున్నట్లు, వారిలో 22 మంది వరకు ఐసియులో చికిత్స పొందుతున్నట్లు తెలిసింది. న్యూ ఆర్‌ఆర్‌పేటలోని ఆయా అపార్ట్‌మెంట్స్‌లో నివాసముంటున్న చిన్నారులు, విద్యార్థులు గురు, శుక్రవారాల్లో పదుల సంఖ్యలో అతిసార బారినపడి కేర్ అండ్ షేర్, జిజిహెచ్, ఇతర ప్రైవేటు వైద్యశాలల్లో చికిత్స పొందుతున్నారు. తీవ్ర అస్వస్థతకు గురైన వారిని కేర్ అండ్ షేర్ వైద్య శిబిరం నుంచి జిజిహెచ్‌కు తరలిస్తున్నారు. ఇళ్లల్లో నుంచి అతిసార బాధితులను జిజిహెచ్, వైద్య శిభిరాలకు తలరించడానికి ప్రత్యేకంగా అంబులెన్స్ సదుపాయం కల్పించాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. 57వ డివిజన్‌లోని ఓవర్‌హెడ్ ట్యాంక్ పరిసర ప్రాంతాల్లో ఏళ్ల తరబడి మరమ్మతులకు నోచుకోని డ్రైనేజీ పక్కగా వాటర్ పైప్‌లైన్లు ఉండటం, అవి లీక్ అయ్యి నీటి కాలుష్యం వల్ల అతిసార ప్రబలిందని 56, 57, 58 డివిజన్ల పరిధిలోని ప్రజలు అంటుంటే ఈ విషయాన్ని మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులందరూ తప్పుదోవ పట్టిస్తున్నారు. గతేడాది వచ్చిన బుడమేరు వరద కారణంగా గ్రౌండ్ వాటర్ కలుషితం అయిందని, ఆ ఎఫెక్ట్ అతిసార ప్రబలడానికి కారణమన్నట్లు స్వయంగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖామంత్రి సత్యకుమార్‌యాదవ్ చెప్పడంపై ప్రజలు మండిపడుతున్నారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా పెట్టిన భోజనాల వల్ల ఫుడ్ పాయిజన్ అయ్యిందనే సందేహాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు వ్యక్తం చేస్తున్నారు. అతిసారతో నీరశించి, వైద్యం కోసం జిజిహెచ్‌కు వెళ్లిన ఆర్‌ఆర్‌పేటకు చెందిన విద్యార్థులకు వైద్య సిబ్బంది అత్యవసరంగా వైద్యసేవలు అందించాల్సిందిపోయి... ఏ ఆహారం తీసుకున్నారు... ఏం టిఫిన్ చేశారంటూ... లేనిపోనీ ప్రశ్నలు వేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు.





నియంత్రణలో అతిసార కేసులు

• కలెక్టర్ జి.లక్ష్మీశ

ప్రజాశక్తి-విజయవాడ: న్యూ రాజరాజేశ్వరిపేటలో అతిసార కేసులు నియంత్రణలోనే ఉన్నాయని, అయినా అత్యంత అప్రమత్తంగా ఉన్నామని ప్రత్యేక వైద్య బందాల పర్యవేక్షణలో బాధితులకు వైద్య శిబిరంలోనూ, న్యూ జీజీహెచ్‌లోనూ అత్యున్నత ప్రమాణాలతో వైద్యసేవలు అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ లక్ష్మీశ కేర్ అండ్ షేర్ స్కూల్‌లోని మెడికల్ క్యాంపుతో పాటు న్యూ జీజీహెచ్‌లో అతిసార బాధితులకు చికిత్స అంది స్తున్న తీరును పరిశీలించారు. రాజరాజేశ్వరిపేటలో తాగునీటి సరఫరా వ్యవస్థలతో పాటు మినరల్ వాటర్ పంపిణీ ప్రక్రియను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య సేవలు అందించేందుకు తగినంత సిబ్బంది, మందులు, ఇతర సౌకర్యా లు ఉన్నాయని.. అధికార యంత్రాంగం పూర్తి నిబద్ధతతో పరిస్థితిని సాధారణ స్థితికి తీసుకొచ్చేందుకు సేవలందిస్తున్నట్లు తెలిపారు. సమస్యకు అసలు కారణం తెలుసుకునేందుకు బ్యాక్టీరియల్‌తో పాటు వైరల్, ఫంగల్ పరీక్షలు చేస్తున్నట్లు వివరించారు. ట్యాంకర్ల ద్వారా మంచినీటిని సరఫరా చేస్తు న్నా మని, మినరల్ వాటర్‌ను ఇంటింటికీ పంపిణీ చేస్తున్నట్లు తెలి పారు. ఏ సహాయం కావాలన్నా కలెక్టరేట్‌లోని కమాండ్ కంట్రోల్ రూమ్ 91549 70454కు ఫోన్ చేయొచ్చన్నారు.



ఆసుపత్రిలో రోగులను పరామర్శిస్తున్న కలెక్టర్



అధికారులకు సూచనలిస్తున్న కమిషనర్ ధ్యానచంద్ర

ఆహార దుకాణాలు మూసివేయండి

• విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశం

ప్రజాశక్తి-విజయవాడ : కొత్త రాజరాజేశ్వరిపేటలోని ఆహార దుకాణాలన్నిటినీ మూసివేయించాలని నగర కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం కొత్త రాజా రాజేశ్వరిపేట పర్యటించి త్రాగునీటి సరఫరా, పారిశు ధ్య నిర్వహణ తదితర అంశాలను కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 56, 57, 58 డివిజన్లో 11 సచివాలయాల పరిధిలోని ప్రతి ఒక్కరికి శుద్ధమైన త్రాగునీరు బుబల్స్, టాంకర్ల ద్వారా సప్లై చేయాలని, ఆ నీరును కాచి చల్లార్చి మాత్రమే తాగాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 11 సచివాలయా లకు కేటాయిం చిన 11 స్పెషల్ ఆఫీసర్లు ప్రతి ఒక్కరికి అతిసారా వ్యాధి రాకుండా నివారణ చర్యలు గురించి అవగాహన కల్పించాలని అన్నారు. నగర పరిధిలోని ఆర్వో ప్లాంట్ ద్వారా నీటి సరఫరా వ్యాపారం చేస్తున్న ప్రతి ఒక్కరికి కచ్చితంగా ట్రేడ్ లైసెన్స్, బిఎస్ఐ సర్టిఫికేషన్ ఉండాలని, లేకపోతే వారి దుకాణాలను మూసేయాలని అధికారులను ఆదేశించారు. చికెన్, మటన్, ఆహార దుకా ణాలన్నీ మూసివేయాలని, హెూట ల్లనిటికి ట్రేడ్ లైసెన్స్ కచ్చితంగా ఉండాలని, లేనిచో వాటిని మూసివేయాలని ఆదేశించారు.



నివారణకు చర్యలు తీసుకోవాలి

• అధికారులకు మేయర్ ఆదేశం

ప్రజాశక్తి-విజయవాడ : ఆరోగ్య సర్వేను పూర్తిస్థాయిలో నిర్వహిస్తూ ప్రతి కుటుంబంలో అనారోగ్యం లేకుండా చూసుకోవాలని నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మీ అధికారులను ఆదేశించారు.నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి శుక్రవారం 57వ డివిజన్ కొత్త రాజరాజేశ్వరి పేటలోని కేర్ అండ్ షేర్ పాఠశాలలో ఉన్న ప్రాథమిక వైద్య శిభిరాన్ని మేయర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అక్కడ చికిత్స పొందుతున్న వారితో మాట్లాడిన మేయర్ భయాందోళన పడాల్సిన అవసరం లేదని డయేరియా బాధితులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ...డయేరియా కేసుల నివారణకు అధికారులు ప్రణాళికా బద్ధమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డయేరియా బాధితులకు సరైన చికిత్స అందించి, వారిని ఆరోగ్యకరంగా ఉంచడమే లక్ష్యంగా పని చేయాలన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహకాలు పంపిణీ

ప్రజాశక్తి-మైలవరం

కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని మండల విద్యాశాఖ అధికారి ఎల్.బాలు అన్నారు. మైలవరం ఓల్డ్ స్టూడెంట్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండల పరిధిలో ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాల పంపిణీ కార్యక్రమం శుక్రవారం స్థానిక ఎస్ఎస్‌కె పాఠశాలలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాటమనేని వెంకటేశ్వరరావు, అడుసుమిల్లి విట్టల్ బాబు, జూలకంటి ప్రసాద్, గూడూరు నాగిరెడ్డి, కోయసుధ, అమీర్ హంజా గొల్లపూడి మోహన్ రావు, భావన తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో అధికారుల పర్యవేక్షణ ఉండాలి

ప్రజాశక్తి-కంచికచర్ల



అభివృద్ధి పనుల్లో అధికారుల పర్యవేక్షణ ఉండాలని ఎంపిపి మలక్ బషీర్ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపిపి మలక్ బషీర్ అధ్యక్షతన మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మండలంలోని కీలక శాఖల అధికారులు గైర్హాజరయ్యారు. ఈ సమావేశానికి ఆయా శాఖల అధికారులు గైర్హాజరు కావటం పట్ల ఎంపిపి మలక్ బషీర్‌తో మండల పరిషత్ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా షేక్ మలక్ బషీర్‌తో పాటు, ఎంపిటిసి యన్ నరశింహారావు మాట్లాడుతూ మండలంలోని మండల పరిషత్ నిధులతో చేసిన అభివృద్ధి పనులు నాసిరకంగా ఉన్నాయని, అభివృద్ధి పనులు జరిగే సమయంలో ఆయా శాఖల అధికారుల పర్యవేక్షణ లేకపోవటం వల్ల, పనులు చేపట్టిన గుత్తేదారులు తూతూ మంత్రంగా పనులు చేసి బిల్లులు తీసుకొని అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన కాలనీల్లో మౌలిక సదుపాయాలు కోసం ఎస్టిమేట్ వేయాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ అధికారి విజయ్ కుమార్ మాట్లాడుతూ రైతులు పంట నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి వేగలేటి మాధవి, ఇన్చార్జి ఎంపిడిఓ ఆనంద కుమారి, ఎంపిటిసిలు, సర్పంచ్ లు పాల్గొన్నారు.

విశ్రాంత ఉపాధ్యాయుడు మేచినేని మృతి



ప్రజాశక్తి-గంపలగూడెం : ఉపాధ్యాయ వృత్తిలో 33 సంవత్సరాలు సేవలందించి, ఎందరో విద్యార్థులకు భవిష్యత్తునిచ్చిన విశ్రాంత ఉపాధ్యాయులు మేచినేని మోహన్‌రావు (85) మృతి చెందారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. గత 4 నెలలుగా వయోభారంతో బాధపడుతూ శుక్రవారం ఉదయం తుదిశ్వాస విడిచినట్లు కుమారుడు (ప్రభుత్వ ఉపాధ్యాయుడు) గోపాలకృష్ణ తెలిపారు. మోహన్‌రావు మృతి చెందినా కొందరికి చూపును ప్రసాదించాలన్న ఉద్దేశంతో కుటుంబ సభ్యుల అనుమతితో అడ్వకేట్ గోగిరెడ్డి కష్టారెడ్డి సహకారంతో విజయవాడ ఎల్వి ప్రసాద్ ఆసుపత్రి వైద్య సిబ్బంది మోహన్‌రావు నేత్రాలను సేకరించారు.

పోస్టల్ ఉద్యోగి వాసుదేవశర్మకు సన్మానం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : మండలంలోని షేర్ మహమ్మద్ పేట వేణుగోపాల స్వామి గుడిలో శుక్రవారం పోస్టర్ ఉద్యోగి చింతలపాటి వాసుదేవ శర్మ - పద్మావతిల ఉద్యోగ విరమణ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు వారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కాకనబోయిన నాగరాజు, దర్శనాల వెంకటరమణ, జల్లా తిరుపతిరావు, గుర్రం నరసింహారావు, గడ్డం రామకష్ణ, మోరే దుర్గాప్రసాద్, చల్లా సుశీల పానుగంటి బ్రహ్మనాయుడు పాల్గొన్నారు.

ప్రమాదంలో గాయపడిన కార్మికుడిని ఆదుకోవాలి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట



మండలంలోని ముక్త్యాల గ్రామ సమీపంలోని కోహెన్స్ ఫార్మా కంపెనీలో ప్రమాదానికి గురైన ఎం రామకష్ణ అనే కార్మికుడికి మెరుగైన వైద్యం అందించి, రూ.15 లక్షలు నష్టపరిహారం అందించి, ఆ కంపెనీలో పర్మనెంట్ ఉద్యోగం ఇవ్వాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. పట్టణంలోని డివిఆర్‌నగర్ లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కోహెన్స్ కంపెనీలో భద్రత ప్రమాణాలు పాటించకపోవడం వలన ఇటువంటి వరుస ప్రమాదాలు జరుగుతున్నాయని, ఈ ప్రమాదాలకు ఫ్యాక్టరీ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కారణమని తెలిపారు. వరుస ప్రమాదాలకు కారణమవుతున్న ఫ్యాక్టరీ యాజమాన్యపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రమాదానికి గురై ఉపాధి కోల్పోయిన కార్మికుడను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి షేక్ గౌస్ మియా, సిఐటియు నాయకులు కోట రవికుమార్, కాకనబోయిన వెంకటేశ్వరరావు, కె శ్రీనివాసరావు పాల్గొన్నారు.

యూరియాను సకాలంలో అందించాలి

ప్రజాశక్తి -మైలవరం : రైతులకు యూరియాను సకాలంలో అందజేయాలని పుల్లూరు సర్పంచి కొనకళ్ల నాగమల్లేశ్వరి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మంగాపురం గ్రామానికి సంబంధించి రైతులకు యూరియా ఇవ్వనంటున్నారని అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. డ్వాక్రా మహిళల సేవింగ్ నగదును బలవంతంగా అధికారులు ఫిక్స్ డిపాజిట్లుగా మారుస్తున్నారని, గ్రూపులో వారికి ఇష్టం లేకుండా ఇలా మార్చటం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ఎంపీడీవో అనురాధ మాట్లాడుతూ పారిశుధ్యం పరంగా వెల్లడం గ్రామం వెనుకబడిందని, అధికారులు ప్రత్యేక దష్టి సారించాలన్నారు. పి బి4 పథకం గురించి విస్తృతంగా ప్రచారం నిర్వహించాలన్నారు. ఎంపీపీ ప్రసన్న రాణి సమావేశానికి గ్రామాల్లో పారిశుధ్యం పై ప్రత్యేక దష్టి సారించి పారిశుధ్యంపై అవగాహన కల్పించాలని సూచించారు.

లోకేష్ చొరవ ప్రశంసనీయం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : నేపాల్లో చిక్కుకున్న సుమారు 215 మంది తెలుగు ప్రజలను సురక్షితంగా స్వదేశానికి తీసుకురావడంలో లోకేష్ కీలక పాత్ర పోషించారని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తెలిపారు. గురువారం రాత్రి ఆయన తన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ నేపాల్ అల్లర్లలో తెలుగు ప్రజలు చిక్కుకున్నారని తెలిసిన వెంటనే కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేసి సహాయక చర్యలను వేగవంతం చేశారని తెలిపారు. బాధితులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారన్నారు. సురక్షితంగా వారిని స్వదేశానికి తీసుకొచ్చారని తెలిపారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకష్ణ, బండిపాలెం పిఎసిఎస్ చైర్మన్ బొల్లినేడి అప్పారావు, పోలంపల్లి పిఎసిఎస్ చైర్మన్ మన్నె బాలకష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పించన్ల డ్యూటీ నుంచి మినహాయించాలని అంగన్‌వాడీల వినతి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట



ఎన్టీఆర్ జిల్లాలో 19 మండలాలలో అంగన్వాడి కార్యకర్తలు సామాజిక పెన్షన్ పంపిణీ చేస్తున్నారని, ట్రావెలింగ్, డబ్బులు పంచే విషయంలో పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పెన్షన్ పంపిణీ నుండి అంగన్వాడీలను మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ చిల్లకల్లు మండల పరిషత్ అధికారులకు శుక్రవారం అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నేతలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే ప్రీ స్కూల్, గర్భిణీ, బాలింతలకు ఫుడ్ పంపిణీతో కూడిన అంగన్వాడి కేంద్రం నిర్వహణ వివిధ రకాల సర్వేలు, రిపోర్టు వంటి వాటి వల్ల పని భారం ఎక్కువవుతుందని తెలిపారు. ఇప్పుడు పెన్షన్లు కూడా పంపిణీ చేయాల్సి రావడంతో తమకు మరింత ఇబ్బందికరంగా మారిందని తెలిపారు. ఈ నేపథ్యంలో అంగన్వాడీలకు పెన్షన్ పంపిణీ నుండి మినహాయింపు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్ ఉమారాణి, షేక్ అల్లాబీ, కె శ్రీదేవి, బి కుమారి, బి రాంబాయి, ఎం ఉషారాణి, కె సత్యవాణి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి - తిరువూరు

విద్యుత్ 11 కెవి తిరువూరు పట్టణ ఫీడర్‌లో లైన్ల మరమ్మతులు నిర్వహిస్తున్నందున కొన్ని ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ తెలిపారు. మునకళ్ళ రోడ్డు, కుమ్మరి బజార్, గవర్నమెంట్ జూనియర్ కళాశాల ఏరియా, జై బావి సెంటర్, బోసుబొమ్మ సెంటర్ మెయిన్ రోడ్డు నుండి బొంబేడయింగ్ వరకు, ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఫైర్ స్టేషన్, పోలీస్ స్టేషన్ ఏరియాలలో శనివారం ఉదయం 8.30 నుండి ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు చెప్పారు. ఆయా ప్రాంతాల్లోని వినియోగదారులు విద్యుత్ శాఖకు సహకరించాలని ఏఈ విజ్ఞప్తి చేశారు.

ఆరోగ్యంపై ప్రజలకు అవగాహన

ప్రజాశక్తి - రెడ్డిగూడెం

రెడ్డిగూడెం మండలంలోని కుదప గ్రామంలో ముందస్తుగా డయేరియా భారిన పడకుండా తహశీల్దార్ జె.సుశీలదేవి ప్రజలకు అవగాహన కలిగించి పలు జాగ్రత్తలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ గంధం పుల్లయ్య, పంచాయితీ సెక్రెటరీ కె.టి.రాజు, విఆర్వో నాగజ్యోతి, నాయకులు సత్యనారాయణ, వీరబాబు మరియు ప్రజలు పాల్గొన్నారు.

డిఎ బకాయిలు చెల్లించాలని నిరసన

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : గత పిఆర్‌సి, డిఎ బకాయిలు వెంటనే చెల్లించాలి కోరుతూ ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఇచ్చిన పిలుపు మేరకు ఇబ్రహీంపట్నం తహశీల్దార్ కార్యాలయం వద్ద ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాసిం మాట్లాడుతూ ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక్క డీఏ కూడా ప్రకటించకపోవడం విచారకరమని అన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుంటే భవిష్యత్తులో పోరాటాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు వి నరేంద్ర, ప్రధాన కార్యదర్శి కె శ్రీనివాసరావు, జిల్లా కౌన్సిలర్లు షేక్ మునీర్ భాషా, పివి దుర్గాప్రసాద్, పి వెంకటేశ్వరరావు, కాటా బత్తుని అశోక్ పాల్గొన్నారు.

న్యాయవాదులు విధుల బహిష్కరణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

ఒంగోలు బార్ అసోసియేషన్ న్యాయవాది జయచంద్ర నాయక్‌పై పోలీసుల అక్రమ చర్యలను నిరసిస్తూ, అదేవిధంగా తెలంగాణ న్యాయమూర్తి బి నగేష్, న్యాయవాది సురేష్ బాబుపై దాడికి నిరసనగా శుక్రవారం జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. న్యాయవాదుల రక్షణ చట్టం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు బద్దుల వెంకటరామయ్య, పసుపులేటి సత్యశ్రీనివాసరావు, దాసరి నాగేశ్వరరావు, ఎం.ఆంజనేయులు, పాల్గొన్నారు.

చీమలపాడులో ఎరువులు పంపిణీ

ప్రజాశక్తి-ఏ కొండూరు :ఏ కొండూరు మండలంలోని ఏడు సహకార సంఘాలకు ఈ ఖరీఫ్ సీజన్ ఆరంభం నుండి 690 మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేసినట్లు మండల వ్యవసాయ అధికారి టిప్పు సుల్తాన్ తెలిపారు. చీమలపాడు సహకార సంఘం వద్ద యూరియా పంపిణీ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా టిప్పుసుల్తాన్ మాట్లాడుతూ మండలంలోని చీమలపాడు సహకార సంఘానికి 60 మెట్రిక్ టన్నులు, కొండూరుకు 2 మెట్రిక్ టన్నులు, కంభంపాడుకు 30 మెట్రిక్ టన్నులు, మాధవరంకు 50 మెట్రిక్ టన్నులు, గొల్లమందలకు 50 మెట్రిక్ టన్నులు, కోదూరుకు 150 మెట్రిక్ టన్నులు, పోలిశెట్టిపాడుకు 150 మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేసినట్లు తెలిపారు. యూరియా పంపిణీ కార్యక్రమాన్ని తాశీల్దార్, సహకార సంఘ అధ్యక్షుడు బెజవాడ శంకర్ పర్యవేక్షించారు.

కళా ఉత్సవంలో విద్యార్థినుల ప్రతిభ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు మండలం అంగలూరు డైట్ కళాశాలలో జరుగుతున్న జిల్లా స్థాయి కళా ఉత్సవంలో మండలంలోని గండ్రాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు శాస్త్రీయ నృత్యం, జానపద గీతాలలో గెలుపొంది ప్రశంసా పత్రాలు అందుకున్నారు. శాస్త్రీయ నృత్యంలో విద్యార్థినులు లింగనబోయిన తేజశ్రీ, దొండా శ్రీలత, జానపద నృత్యాలలో వల్లాపురం స్వాతి, దారెల్లి ప్రణీత, పచ్చిపాల భువనేశ్వరి, రేగళ్ల అపర్ణ, మోదరన్ దాస్యులో కుంచపు లక్ష్మీవర్ష, కోడిమెల అనిత, సంపంగి శ్రావ్య, మైదాసు శ్రీవల్లి పాల్గొని బహుమతులు పొందారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు దోసపాటి నాగేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీకాకుళపు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

రాయితీపై పశువుల దాణా అందజేత

ప్రజాశక్తి -చందర్లపాడు

సబ్సిడీ పశువుల దాణాను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మాజీ జడ్పీటీసీ, సొసైటీ బ్యాంక్ చైర్మన్ వాసిరెడ్డి ప్రసాద్ తెలిపారు. చందర్లపాడు మండలంలోని కోనాయపాలెం, పాతబెల్లం, కొండవారిపాలెం గ్రామాలలో ఎస్సీ పాడి రైతులకు సబ్సిడీ కింద దాణాను శుక్రవారం పశు వైద్యులు, సొసైటీ బ్యాంకు చైర్మన్ వాసిరెడ్డి ప్రసాద్, కోకా వెంకటేశ్వరరావు పంపిణీ చేశారు. ఒక్కొక్క బస్తా రూ.1,100 కాగా సబ్సిడీ 50 శాతం రూ.550 ధరతో రైతులకు 80 బస్తాలు అందజేశారు.

15న ధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - గుడివాడ : భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను అమలు చేయాలని కోరుతూ ఈనెల 15వ తేదీన రాష్ట్ర లేబర్ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కృష్ణా జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షుడు రేపానికొండ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొండ మాట్లాడుతూ వెంటనే భవన నిర్మాణ కార్మికులకు సరైన న్యాయం చేయాలని లేనిచో ఉద్యమాలను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విశ్వ కళా భవన్ అధ్యక్షుడు కోరం రాజు, కార్పెంటర్ యూనియన్ కార్యదర్శి ప్రభుదాస్, ప్రైవేట్ ఎలక్ట్రికల్ యూనియన్ అధ్యక్షుడు తాళ్ళూరి పెద నాగేశ్వరరావు (డాల్ఫిన్), రవి, నాగేశ్వరరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు (హనుమాన్ జంక్షన్) :** సంక్షేమ బోర్డు పునరుద్ధరణ, కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఈ నెల 15 న విజయవాడ లేబర్ కమిషనర్ కార్యాలయం వద్ద



గుడివాడలో...

జరిగే ధర్నా కార్యక్రమాన్ని కార్మికులు జయప్రదం చేయాలని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కృష్ణా జిల్లా అధ్యక్షులు రాజనాల సురేష్ పిలపునిచ్చారు. హనుమాన్ జంక్షన్ లో అడ్డా కూడలి వద్ద బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ హనుమాన్ జంక్షన్ టౌన్ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హజరైన సురేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు అధికారంలోకి రాగానే బిల్డింగ్ కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరణ చేస్తామని హామీ ఇచ్చి నెరవేర్చడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సలారి నరసయ్య, రాజా, ప్రసాద్, రామకృష్ణ పాల్గొన్నారు.


బురద రోడ్డుపై డస్ట్ పోసిన దృశ్యం

అల్లాపురంలో రోడ్ల అభివృద్ధికి చర్యలు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం అల్లాపురం పంచాయతీలో మట్టి రోడ్ల అభివృద్ధికి చర్యలు చేపట్టినట్లు కార్యదర్శి ఉమామహేశ్వరరావు తెలిపారు. శుక్రవారం పంచాయితీ పరిధిలో ఎస్సీ కాలనీ, బీసీ కాలనీ ఏరియాలో జరుగుతున్న రోడ్ల అభివృద్ధి పనులను సర్పంచ్ డొక్కు వెంకన్న బాబుతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ ఎంఎల్ఎ యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాల మేరకు మూడు లక్షల రూపాయల పంచాయతీ నిధులతో పేదల పేటల్లో బురద రోడ్లపై కంకర డస్ట్ పోయించి అభివద్ధి పనులు చేయిస్తున్నామన్నారు. అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాల్లో కూడా డస్ట్ పోయించి బురద లేకుండా చేసినట్లు వివరించారు. అదేవిధంగా డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కూడా ఎమ్మెల్యే సహకారంతో చర్యలు తీసుకునేలా ప్రతిపాదనలు రూపొందించామన్నారు.

పేర్ని నాని ఆరోపణలకు ఖండన

ప్రజాశక్తి- కలక్టరేట్ (కృష్ణా) : పేర్ని నాని తప్పుడు ఆరోపణలు ఆపాలని, లేకపోతే నాని చేసిన బాగోతాలన్నీ రికార్డులతో సహా బయటపెడతామని పలువురు టిడిపి నాయకులు హెచ్చరించారు. రంగనాయక స్వామి దేవస్థాన భూములపై పేర్ని నాని చేసిన అసత్య ఆరోపణలపై శుక్రవారం పలువురు టిడిపి నాయకులు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 6వ డివిజన్ ఇంచార్జి దిలీప్ మాట్లాడుతూ 2006 మే 18న ఎండోమెంట్ కమిషన్ ఆర్డర్‌తో 5 ఎకరాలు 33 సెంట్ల రంగనాయక స్వామి దేవస్థాన భూములను నీ అనుచరులకు తక్కువ రేటుకు కట్టబెట్టావని అప్పట్లో భూములు లాక్కున్నది నువ్వేనని రికార్డులు చెబుతున్నాయన్నారు. ఒక్క రూపాయి కూడా ప్రభుత్వానికి చెల్లించకుండా హెచ్డి కరెంట్ పోల్స్ తరలించావని, ఇప్పుడు వచ్చి ఎవరో భూములు అమ్ముకుంటున్నారని అవాస్తవాలు చెబుతున్నావు అని ధ్వజమెత్తారు. సీనియర్ నాయకుడు గొర్రెపాటి గోపీచంద్, గొడుగుపేట వెంకటేశ్వర స్వామి దేవస్థాన చైర్మన్ వడ్లమూడి లక్ష్మీనరసింహారావు, మార్కెటింగ్ యాడ్ చైర్మన్ కుంచనాని, కార్పొరేటర్ అన్నం ఆనంద్ పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై ప్రచార రథం ప్రారంభం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ప్రజలు హెచ్.ఐ.వి , ఎయిడ్స్, ఇతర వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఇంచార్జి అధికారి డాక్టర్ ఏ.వెంకట్రావు సూచించారు. జిల్లా వైద్య శాఖ కార్యాలయం, దిశ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన, హెచ్.ఐ.వి , ఎయిడ్స్ ప్రచార రథాన్ని శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం వద్ద జండా ఊపి ప్రారంభించారు. దిశ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ ఎల్ మధుసూదన్ రావు మాట్లాడుతూ ఈ ప్రచార రథం యొక్క ముఖ్య ఉద్దేశం గ్రామీణ ప్రాంతంలో ఉన్న ప్రజలకు హెచ్.ఐ.వి , ఎయిడ్స్, క్షయ మరియు సుఖ వ్యాధులు పై చిత్ర ప్రదర్శన ద్వారా అవగాహన కల్పిస్తూ, వారి సందేహాలను తీర్చుకోవచ్చన్నారు.

విక్కుర్తి శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : ప్రముఖ పారిశ్రామికవేత్త కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలు అవనిగడ్డలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం శ్రీనివాస్ గ్రామ దేవత శ్రీలంకమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ పూజారి ప్రత్యేక పూజలు నిర్వహించి శేష వస్త్రంతో శ్రీనివాసులు సత్కరించారు. అదేవిధంగా రాజీవ్ సెంటర్లో ఉన్న అభయాంజనేయ స్వామి ఆలయంలో కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అభిమానులు వి ఎస్ ఆర్ యువసేన కార్యకర్తలు కోలాహలంగా బాణసంచా పేల్చి రాజీవ్ సెంటర్ నుండి ఇంటి వరకు ర్యాలీగా తరలి వెళ్లారు. అనంతరం కేక్ కట్ చేసి అభిమానులకు తినిపిం చారు. నియోజకవర్గంలో నలుమూలల నుండి ఆయన అభిమానులు తరలివచ్చి బొకేలు శాలువాలు పూలదండలతో శ్రీనివాసును సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమనగడ్డ ప్రభుత్వ ఏరియా వైద్యశాలలోని రోగులకు సిబ్బందికి శ్రీనివాస్ జన్మదిన పురస్కరించుకొని ఆయన సోదరుడు విక్కుర్తి రాంబాబు న్యాయవాది రామకష్ణ పండ్లు రొట్టెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తన తండ్రి విక్కుర్తి వీర రాఘవయ్య విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పులిగడ్డ మాజీ సర్పంచ్ దాసి ఆదిబాబు ఆయన మిత్రబందం ,పులిగడ్డ చంద్ర, బర్మా శ్రీనివాసరావు, బర్మా బుజ్జి ,శీలం భాస్కర్‌రావు, బొప్పన పవన్, రిటైర్డ్ వైస్ ప్రిన్సిపాల్ భోగాది సుబ్రహ్మణ్యేశ్వరరావు పాల్గొన్నారు


విక్కుర్తి శ్రీనివాస్‌కు గజమాల వేస్తున్న దృశ్యం


గన్నవరం మండలం వీరపనేనిగూడెంలో రైతులు ఎదురుచూపు

తీరని యూరియా కష్టాలు


ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం వీరపనేనిగూడెంలో శుక్రవారం యూరియా కోసం రైతులు పరుగులు తీశారు. ఉదయం 6 గంటల నుంచి వందల సంఖ్యలో సొసైటీ వద్ద క్యూ కట్టారు. నిలువ కాళ్ళపై నిరీక్షించిన ఒక్క కట్ట యూరియా కూడా దొరక్క పోవడంతో చాలామంది రైతులు ఆవేదన చెందారు. ఈ సొసైటీ కి 330 బస్తాలు వచ్చాయి. ఈ విషయం తెలుసుకున్న మూడు గ్రామాల్లోని రైతులు వందల సంఖ్యలో సొసైటీ వద్దకు చేరుకున్నారు. ఒక్కో రైతుకు ఒక బస్తా చొప్పున ఇచ్చిన 330 మందికి సరిపోతుంది. కానీ 500 నుంచి 600 మంది రైతులు రావడంతో సొసైటీ వద్ద గందరగోళం చోటుచేసుకుంది. సిబ్బంది వారిని అదుపు చేయడం కష్టంగా మారింది. మరో లోడు వస్తే కొంతవరకు ఇబ్బంది తీరుతుందని ఏపీ రైతు సంఘం నాయకులు గొంగటి వీర్రాజు తెలిపారు.

యూరియా పంపిణీ

ప్రజాశక్తి-పమిడిముక్కల : మండలంలోని వీరంకిలాకు సహకార సంఘంలో యూరియా అందు బాటులో ఉందని సంఘం ప్రెసిడెంట్ మైనేని వెంకటనరేంద్ర తెలిపారు. శుక్రవారం వీరంకిలాకు సహకార సంఘంలో రైతులకు రెండు ఎకరాలకు చొప్పున పంపిణీ చేశామన్నారు. **ప్రజాశక్తి-పామర్రు :** గ్రామాల్లోని రైతులకు అవసరమైన యూరియాను ఆయా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా అందిస్తున్నట్లు పామర్రు ఏడిఏ బి స్వర్ణలత అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కురుమద్దాలి పిఎసిఎస్‌లో 15 టన్నుల యూరియాను 195 మంది రైతులకు, జుజ్జువరం పిఎసిఎస్ పరిధిలోని పసుమర్రులో 12.5 టన్నుల యూరియాను 131 మంది రైతులకు అందించామన్నారు. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డిఎస్పి యు.బంగారురాజు పర్యవేక్షణలో ఏవో శివ నాగరాణి, పెద్దమద్దాలి పిఎసిఎస్ అధ్యక్షుడు దేవరపల్లి రామ కోటేశ్వరావు పాల్గొన్నారు.

ట్యాంకర్ అందజేత అభినందనీయం : ఎంఎల్ఎ

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ పట్టణ ప్రజలతో పాటు అనేక ప్రాంతాలలో భగీరథుడుగా పేరు గాంచిన నుగలాపు వెంకటేశ్వరరావు నేడు మళ్ళీ ద్వారకా తిరుమల దేవస్థానానికి ట్యాంకర్ ట్రైలర్‌ను అందించడం అభినందనీయమని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. శుక్రవారం స్థానిక ఆటోనగర్‌లోని శ్రీశ్రీనివాస ఆటో ఇంజనీరింగ్ వర్క్సులో నుగలాపు జయలక్ష్మీ ఛారిటబుల్ ట్రస్టు చైర్మన్ నుగలాపు వెంకటేశ్వరరావు, ట్రస్టు మేనేజర్ నుగలాపు సురేషబాబుల ఆధ్వర్యంలో ద్వారకా తిరుమల దేవస్థానంకు రూ.2 లక్షల10వేలు విలువగల ట్యాంకర్ ట్రైలర్‌ను దేవస్థాన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుకు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ట్యాంకర్‌ను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రారంభించారు. అనంతరం స్టేడియం కమిటి ఉపాధ్యక్షులు యలవర్తి శ్రీనివాసరావులతో కలసి ఎమ్మెల్యే వెనిగండ్ల మాట్లాడుతూ మాజీ మున్సిపల్ చైర్మన్ నుగలాపు పట్టణ ప్రజలకు గత 25 సం॥ల క్రితం నుండి ట్యాంకర్‌ల ద్వారా నీటిని అందించి భగీరథుడిగా పేరును తెచ్చుకున్నార్నారు. గుడివాడతో పాటు పరిసర ప్రాంతాలలో ఉన్న దేవస్థానాలకు, మున్సిపాలిటిలకు ఎన్నో పర్యాయాలు ట్యాంకర్‌లను అందించారన్నారు. విజయవాడ తరువాత ఉన్న అతి పెద్ద ఆటోనగర్ గుడివాడలోనే ఉందని, దీనికి పూర్వ వైభవం తీసుకు వచ్చేందుకు కృషి చేస్తానన్నారు. జనసేన ఇన్‌చార్జి బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి నాయకులు డా॥ గోర్జి సత్యనారాయణ, పిన్నమనేని బాబ్జీ, నిమ్మగడ్డ సత్యసాయి, జోగా బాలకృష్ణ, వసంతవాడ దుర్గారావు పాల్గొన్నారు.



నాలుగో రోజుకు రిలే దీక్షలు

ప్రజాశక్తి-ఉంగుటూరు : మండలంలోని ఎలుకపాడు గ్రామంలో 12 ఎకరాల భూమిని గ్రామంలో ఉన్న దళితులు, బిసిలకు 10 సెంట్లు చొప్పున అసైన్మెంట్ కమిటీ తీర్మానం ప్రకారం పంపిణీ చేశారు. ఆ భూమిని కొన్ని సంవత్సరాల నాటినుంచి పంటలు పండించుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరిలో కొంతమంది కి పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చారు కానీ ఆన్లైన్ చేయకపో వడంతో ప్రభుత్వం ఇస్తున్న రైతు నేస్తం కానీ, పంట నష్టపరిహారం అందడం లేదు. దీంతో మచిలీపట్నం జిల్లా కలెక్టర్ కార్యాల యంలో, టిడిపి రాష్ట్రపార్టీ కార్యాలయంలో ప్రజాప్రతినిధులను కలిసి సమస్య ను వివరించారు. ఫలితంగా అధికారులు స్పందించి ఆర్డిఓ భూమిని పరిశీలన చేసి తక్షణమే బాధితులు అందరి పేరులను ఆన్లైన్ చేయాలని ఆదేశాలు ఇచ్చారు. ఆదేశాలు ఇచ్చి మాసాలు గడుస్తున్నా సమస్య మాత్రం ముందుకు పరిష్కారం కావడం లేదనీ, నాలుగు రోజులుగా నిరాహారదీక్షలు చేస్తున్నట్లు వారు వివరించారు. వీరి నిరాహార దీక్షలో వారికి మద్దతుగా వ్యవసాయ కార్మక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి అజ్మీరా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. బాధితులు ప్రసంగి, సుగుణరావు, యాకోబు, కోటేసు, జ్ఞానానందం, దేవమాత, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

పిపిపి పద్ధతిలో వైద్య కళాశాలల ఏర్పాటు తగదు

ప్రజాశక్తి-అవనిగడ్డ : రాష్ట్రంలో ప్రభుత్వం పిపిపి పద్ధతిలో వైద్య కళాశాలలు ఏర్పాటు రిజర్వేషన్ల ప్రక్రియకు నష్టం కలిగిస్తుందని జై భీమ్ భారత్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ సముద్రాల అంబేద్కర్ విమర్శించారు. శుక్రవారం అవనిగడ్డలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం 17 మెడికల్ కాలేజీలు తీసుకువస్తే వాటిని పూర్తిచేసి వైద్య విద్య అభ్యసించేందుకు అవకాశం కల్పించవలసిందిపోయి పిపి పద్ధతిలో మెడికల్ కళాశాలలను ప్రైవేటుకిరించాలని చేసే ప్రయత్నం మెడికల్ విద్యార్థుల భవిష్యత్తు అంధకారంగా మారబోతుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషనల్ సిస్టం 1974 ప్రకారం ప్రభుత్వ మెడికల్ కళాశాల లు ప్రైవేటీకరణ జరిగితే ఉన్న సీట్లలో సగభాగం మేనేజ్మెంట్ కోటకు ఏలిజిబుల్ అవుతుందని, అప్పుడు వైద్య విద్య పేద విద్యార్థులకు ముఖ్యంగా ఎస్సి, ఎస్టి, బిసి, ఈ డబ్ల్యూ ఎస్ మైనార్టీల రిజర్వేషన్లకు పెనుప్రమాదం వాటి అవకాశం ఉందన్నారు. పేద విద్యార్థులు వైద్య విద్యకు దూరమవుతారు అన్నారు. దీనితో పేదవారు డాక్టర్లు అవ్వాలని కోరిక కలగానే మిగిలిపోతుందన్నారు.

స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్‌గా నాగమణి ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-చల్లపల్లి : స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన చల్లపల్లికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ బోలెం నాగమణి శుక్రవారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో కార్పొరేషన్ డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ, కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరాం సమక్షంలో నాగమణి ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం బోర్డు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ డైరెక్టర్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్‌ను బోలెం రామారావు, నాగమణి దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు.

సమస్యల పరిష్కారానికి కృషి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి - గుడివాడ : ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక రాజేంద్రనగర్‌లోని ఆయన స్వగహంలో పట్టణ, నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన ప్రజల నుండి ఎమ్మెల్యే రాము సమస్యల అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల వినతులను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రజల న్యాయబద్ధమైన సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కషి చేస్తానన్నారు. అర్జీదారుల సమస్యలను సంబంధిత శాఖ అధికారులు, ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్‌చార్జి బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి నాయకులు చేకూరు జగన్‌మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గం

విద్యార్థులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

- పిబి సిద్ధార్థ సైన్స్ ఎగ్జిబిషన్ ముగింపులో శరత్ కుమార్

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్



జ్ఞానం అవధులు లేనిదని, అణువిజ్ఞానం వల్ల అనంత ఉపయోగాలున్నాయని, విద్యార్థులు సాంకేతికతను పెంపొందించు కోవడం ద్వారా ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవాలని రాష్ట్ర శాస్త్ర, సాంకేతిక మండలి మెంబర్ సెక్రెటరీ, చీఫ్ ఎగ్జిక్యూటివ్ డాక్టర్ కె.శరత్ కుమార్ అన్నారు. విజయవాడ పి.బి. సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల భౌతికశాస్త్ర విభాగం, ఇందిరాగాంధీ సెంటర్ ఫర్ ఆటమిక్ రీసెర్చ్ సంయుక్త నిర్వహణలో గత ఐదు రోజులుగా కళాశాల ఆడిటోరియంలో జరుగుతున్న అణు విజ్ఞాన ప్రదర్శన శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా వెబినార్ హాలులో జరిగిన కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేశ్ మాట్లాడుతూ.. డాక్టర్ కె.శరత్ కుమార్ సిద్ధార్థ పూర్వ విద్యార్థి అని హర్షం వ్యక్తం చేశారు. ఫిజిక్స్ విభాగాధిపతి డాక్టర్ టి.శ్రీనివాసకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలోనే మొదటిసారిగా ఏర్పాటైన వైజ్ఞానిక ప్రదర్శనను గత ఐదు రోజులుగా 8 వేల 300 మంది ఉపాధ్యాయులు, విద్యార్థులు సందర్శించినట్లు వెల్లడించారు. ముఖ్య అతిథి శరత్ కుమార్‌తో పాటు ఇందిరాగాంధీ సెంటర్ ఫర్ ఆటమిక్ రీసెర్చ్ ప్రతినిధి జలజా మదన్మోహన్, సైంటిఫిక్ ఆఫీసర్ కె. పార్థివన్, శాస్త్రవేత్త ఎన్.రాములను డైరెక్టర్ వేమూరి బాబూరావు, ప్రిన్సిపాల్ మేకా రమేశ్ సత్కరించారు.

విద్యార్థులు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి -విజయవాడ సిటీ

విజయవాడ వన్‌టౌన్లోని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ మేనేజ్మెంట్ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో ది ఆర్ట్ అఫ్ ఫస్ట్ ఇంప్రెషన్స్: పర్సనల్ గ్రూమింగ్ ఫర్ ఎంబీఏ ఇంటర్వ్యూస్ అంశంపై శుక్రవారం సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ అడ్వకేట్, జోన్ ట్రైనర్, జేసీఐ ఇండియా ప్రతినిధి జేఎఫ్ జీఎస్ఆర్ అరవింద్ హాజరై విద్యార్థులకు అత్యంత ప్రేరణాత్మకంగా, విలువైన సూచనలు అందించారు. ముఖ్యంగా ఇంటర్వ్యూలలో మొదటి ఐదు నిమిషాల్లో వ్యక్తిత్వ ప్రదర్శన విజయానికి కీలకమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగ కళాశాల సెక్రటరీ డాక్టర్ సిఎ. చిట్టా అమర్ సుదీర్, ట్రెజరర్ కాజా రాఘవయ్య, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.శరవణ కుమార్, మేనేజ్మెంట్ స్టడీస్ విభాగాధిపతి డాక్టర్ వి. చంద్రశేఖర్ రావు పాల్గొన్నారు.

18 నుండి ఫార్మా ప్రో, ప్యాక్ ఎక్స్‌పో

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ

ఈ నెల 18 నుండి 20 వ తేదీ వరకు ఫార్మా ప్రో, ప్యాక్ ఎక్స్‌పో 2025 జరుగుతుందని నిర్వాహకులు ఎస్. రాజేష్ తెలిపారు. నగరంలోని ఓ హెూటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. జీవ శాస్త్రాలు, ఫార్మాస్యూటికల్ తయారీ రంగాలు సాంకేతికత, పరిశోధన, ఆవిష్కరణల గురించి ఈ ఎక్స్ పో నందు ఉంటాయని అన్నారు. హైదరాబాద్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో ఈ నెల 18 నుంచి 20 వరకు జరిగే సహ-స్థానంలో ఉన్న వాణిజ్య ప్రదర్శనలైన అనలిటికాల్యాబ్ ఇండియా, ఫార్మా ప్రో అండ్ ప్యాక్ 2025 పెద్ద ఎత్తున జరుగ నుండి అన్నారు. ఇప్పటి వరకు అత్యంత పెద్ద, వ్యాపార ఆధారిత వేదికగా ఉంటుందని అన్నార. ప్రయోగశాల సాంకేతికత ఫార్మా ఆవిష్కరణలతో కలిసే ఒక కూడలిని సష్టిస్తుంది అన్నారు..

సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గం

- షాపు ఎంప్లాయీస్ యూనియన్ గౌరవాధ్యక్షులు సిహెచ్.బాబూరావు

ప్రజాశక్తి-విజయవాడ

షాపు ఉద్యోగుల హక్కులు, సమస్యల పరిష్కారంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, వాటి సాధన కోసం పోరాటాలు, ఆందోళనలు నిర్వహించాలని షాపు ఎంప్లాయీస్ యూనియన్ గౌరవాధ్యక్షులు సిహెచ్ బాబూరావు పిలుపునిచ్చారు. షాప్ ఎంప్లాయిస్ యూనియన్ నగర 15వ మహాసభ శుక్రవారం స్థానిక బాలోత్సవన్ భవన్, మన్నె సోబ్బయ్య ప్రాంగణంలో జరిగింది. ముందుగా షాపు ఎంప్లాయీస్ యూనియన్ జెండాను యూనియన్ నగర కార్యదర్శి వై.సుబ్బారావు ఆవిష్కరించారు. ఈ మహాసభకు యూనియన్ నాయకులు జి.వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ... పోరాటాలు, ఆందోళనల ద్వారానే షాపు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఉన్న చట్టాలను మార్పు చేసి, లేబర్ కోడ్లు తీసుకురావడం వల్ల కార్మికులు తమ హక్కులను కోల్పోయారని తెలిపారు. పని గంటలు పెండంతో పాటు, సెలవు దినాల్లో కూడా బలవంతంగా పని చేయించుకొనే విధంగా చట్టాలు రూపొందిచారని వివరించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలనే రాష్ట్రంలో



సభలో మాట్లాడుతున్న సిహెచ్.బాబూరావు

కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ఒక పక్క చాలీ చాలని జీతాలతో సతమతమవతుంటే, మరోపక్క కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను పెంచి భారాలు మోపుతోందన్నారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు పెరిగి, ప్రజానీకం చెడు మార్గాల్లోకి వెళ్తున్నారనీ, మహిళలే కుటుంబ భారం మోయాల్సివస్తుందని తెలిపారు. ఈ పరిస్థితుల్లో ఎక్కువ శాతం మహిళలు షాపుల్లో పనిచేయాల్సి వస్తుందనీ, వీరికి కనీస మౌళిక సదుపాయాలు లేకపోవడం, ఖాళీ సమయాల్లో షాపుల్లో కూర్చునే అవకాశం లేకపోవడం వల్ల వెరికోస్వెయిన్స్ వంటి దీర్ఘకాల వ్యాధుల బారిన పడుతున్నారన్నారు. నగరంలో షాపింగ్ మాల్స్ పెరుగుతున్న సందర్భంలో ఇటువంటి సౌకర్యాలపై ప్రభుత్వం దష్టి పెట్టాలని, కనీసం వేతనాలు అమలు చేసే విధంగా చట్టాలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్‌టిఆర్ జిల్లా శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ ఎ. కమల మాట్లాడుతూ... ప్రస్తుతం షాపు ఉద్యోగులుగా ఎక్కువ శాతం మంది మహిళలే వున్నారనీ, వీరంతా ఇంటిలోనూ, బయట షాపుల్లోనూ అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. నిఘా కెమెరాల ద్వారా పర్యవేక్షణతో పాటు, మహిళలను ఇబ్బంది పెట్టే విధంగా కొన్ని సంస్థలు తయారయ్యాని తెలిపారు. మహిళా అభివద్ధికే పని చేస్తామని చెప్పుకుంటున్న ప్రభుత్వాలు మహిళా షాపు ఉద్యోగులు పడుతున్న బాధలు గురించి, సమస్యల గురించి పట్టించుకోవడం లేదన్నారు. పురుషులతో పాటు సమాన పని చేసినప్పటికీ, వారితోపాటు సమానవేతనం ఇవ్వడం లేద్నారు. ఇటువంటి పరిస్థితులను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్ళి పరిష్కారం చేసుకోవాల్సిన బాధత్య మనపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు, సిఐటియు సెంట్రల్ సిటీ అధ్యక్ష్య, కార్యదర్శులు కె.దుర్గారావు, ఎంవి సుధాక్ తదితరులు మాట్లాడారు. మహాసభలో యూనియన్ నాయకులు జి.ఈశ్వరచంద్ర కుమార్, ఎ.హేమ, ఎన్.విజయలక్ష్మి, డి.ప్రకాశ్, సిహెచ్. శివరావ్, లీలావతి పాల్గొన్నారు.

దసరా ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి- విజయవాడ సిటీ

దసరా శరన్నవరాత్రుల ఉత్సవ వేడుకలు ఏర్పాట్లు పూర్తిస్థాయిలో జరుగుతున్నాయని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు. శుక్రవారం తన పర్యటనలో భాగంగా దసరా శరన్నవరాత్రుల ఉత్సవ వేడుకల ఏర్పాట్ల క్రమంలో విఎంసి మెయిన్ ఆఫీస్ వద్ద నూతనంగా ఏర్పాటు చేయనున్న హెూల్డింగ్ ఏరియాను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ దసరా శరన్నవరాత్రులలో యాత్రికులకు ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, మరుగుదొడ్లు, ఉచిత చెప్పుల స్టాండ్ వంటి ఏర్పాట్లు తోపాటుగా, 39 ప్రాంతాలలో 25 లక్షల వాటర్ బాటిల్స్, 35



లక్షల వాటర్ ప్యాకెట్స్ ను యాత్రికులకు అందుబాటులో ఉంచనున్నామని తెలియజేశారు. మరొక 19 ప్రాంతాలలో యాత్రికుల సౌకర్యార్థం 405 తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. 1,490 మందితో పారిశుద్ధ్య నిర్వాహణ, ప్రజల సౌకర్యార్థం ఆరు ప్రాంతాలలో ఉచిత చెప్పుల స్టాండ్లు ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు.

పాఠశాలకు కంప్యూటర్ అందజేత

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహింపట్నం మండలం కొటికలపూడి గ్రామంలోని పాఠశాలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలగా మార్పు చేసిన అనంతరం పాఠశాలలో కనీస వసతుల కల్పనలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.వి మాలిని ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయులు వల్లెపు నరేంద్ర, సయ్యద్ ఖాసిం దాతలను సమీకరించి వారి ద్వారా కంప్యూటర్ టేబుల్‌లు, మూడు ప్రింటర్లు, అసెంబ్లీ నిర్వహణకు స్పీకర్, పాఠశాలకు గేటును ఏర్పాటు చేసి దాతల చేతుల మీదగా శుక్రవారం అందించారు. దాతలు పత్రి లేపాక్షి, వి.స్.స్ సావిత్రి, బాలకష్ణ, కెవి.జ్యోతికమ్మ, వి.కోటేశ్వరరావు, ఎస్.బి.కిరణ్, శ్యామ్ సుందర్ పాఠశాలకు విచ్చేసి వాటిని అందజేశారు.

మార్కెటింగ్ నైపుణ్యాలే లాభాలకు మూలం

ప్రజాశక్తి -విజయవాడ సిటీ :వినియోగదారుల అవసరాలు, మార్కెట్ ట్రెండ్స్, పోటీ పరిస్థితుల ఆధారంగా మార్కెంటిగ్ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని, వ్యాపారంలో వాటిని అనువర్తింపజేయడం ద్వారా చక్కటి లాభాలు పొందటం సాధ్యమవుతుందని, అశోక టాల్కం పౌడర్ సేల్స్ అండ్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ రసేష్ అన్నారు. కెబిఎన్ కళాశాల ఎంబిఎ విభాగం ఆధ్వర్యాన శుక్రవారం మీట్ ద సీఈఓ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రసేష్ మాట్లాడుతూ సోషల్ మీడియా, డిజిటల్ మార్కెటింగ్, కస్టమర్ సెంట్రిక్ సర్వీసులు ఆధునిక మార్కెటింగ్‌లో ముఖ్యపాత్ర పోషిస్తున్నాయని చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి.కృష్ణవేణి, హిందూ హైస్కూల్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వి.నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్స్ ఎం.వేంకటేశ్వరరావు, పి.ఎల్.రమేష్, విభాగాధిపతి రవికిరణ్ పాల్గొన్నారు. ఎంబిఎ అధ్యాపకులు పి.స్వప్న అతిథి రసేష్‌తో ముఖాముఖి నిర్వహించారు.

రేషన్ షాపు కేటాయించాలని వినతి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని కేతనకొండ గ్రామంలో ప్రభుత్వ పౌరసరఫరాల చౌక దుకాణం కేటాయించిన ప్రాంతంలో కాకుండా దూరంగా ఏర్పాటు చేయడంతో రేషన్ బియ్యం తెచ్చుకునేందుకు వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే తమకు కేటాయించిన రేషన్ షాపును తమ ప్రాంతంలో ఏర్పాటు చేయాలని గ్రామస్తులు ఇబ్రహీంపట్నం తహశీల్దార్ వై వెంకటేశ్వర్లుకు వినతిపత్రం సమర్పించారు. కేతన కొండ గ్రామంలో రెండో వార్డులో బీసీ కోటలో మంజూరైన రేషన్ షాప్‌ను నిబంధనలకు విరుద్ధంగా జనరల్ వ్యక్తులు తీసుకొని దూరంగా 10 వార్డులో షాపు నిర్వహిస్తున్నారు. అధికారులు స్పందించి తమ ప్రాంతానికి కేటాయించిన రేషన్ షాపును తమ ప్రాంతంలో ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు రెంటపల్లి నాగరాజు, కో ఆప్షన్ సభ్యులు పఠాన్ నాగుల్ మీరా, ఎంపిటిసి సభ్యులు పులి సువర్ణ రాజు, రంగస్వామి,నాగేశ్వరావు పాల్గొన్నారు.

సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

కూటమి ప్రభుత్వం పేదలకు ఎల్లపుడూ అండగా ఉంటుందని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పేర్కొన్నారు. పేదలు అత్యవసర ఆరోగ్య అవసరాల నిమిత్తం ప్రభుత్వం నుండి సిఎంఆర్‌ఎఫ్ - ఎల్ఒసి చెక్కులను తెప్పించినట్లు తెలియజేశారు. శుక్రవారం తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయంలో నియోజకవర్గంలోని 5వ డివిజన్‌కు చెందిన డి.గిరిజకు రూ.2,50,000, కష్ణలంకకు చెందిన పి.శశికుమార్‌కు రూ.10 లక్షల చెక్కులను ఎమ్మెల్యే స్వయంగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్, రేపాకుల శ్రీను, పెనుగొండ శ్రీను, షరీఫ్. హనీఫ్, కొండేటి వెంకట్రావు, తెంటు రాజేష్, పాల్గొన్నారు.

ఈ-వెంట్ ఎలక్ట్రిక్ స్కూటర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

సారోగి ఈ-వెంచర్స్ ఎలక్ట్రిక్ మొబిలిటీ విభాగమైన ఈ-వెంట్, ఈవి ద్విచక్ర మార్కెట్‌లో తన స్థితిని క్రమంగా బలోపేతం చేస్తోందని సంస్థ డైరెక్టర్ ఉమా సారిగి ఒక ప్రకటనలో తెలిపారు. లైట్నింగ్, మారియం, జెవి, మాకి, రాబిటర్, తాజాగా విడుదలైన ఫాక్సీ వంటి విస్తత శ్రేణితో, ఈ బ్రాండ్ విశ్వసనీయత, ఆధునిక డిజైన్, దీర్ఘకాల విలువను కలిపి విస్తత శ్రేణి రైడర్ల కోసం ఒక విశ్వసనీయ పేరుగా నిలుస్తోందని అన్నారు. కంపెనీ ప్రత్యేకంగా అభివద్ధి చేసిన స్మార్ట్ బ్యాటరీ కనెక్టర్ డ్యుయల్ మోడ్ కంట్రోలర్ వినియోగం వల్ల మరింత మదువైన శక్తి సరఫరా, మెరుగైన మైలేజ్, బ్యాటరీ మన్నిక వేగవంతమైన ఛార్జింగ్, ఎక్కువ కాలం అందిస్తుంది అని వివరించారు.